శ్రీ మద్భగవద్గీత
వ్యాఖ్యాత: శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు
పంచమ ముద్రణము: వెల రూ 4-0-0
(పోస్టేజి రూ 0-9-0)
సంస్కృత మూలము, శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు వ్రాసిన తెలుగు టీకా తాత్పర్య విశేషార్థ వివరణలుగల 400 పుటల గ్రంథము. గీతాధ్యయనము చేయువారికి విక్కిలి ఉపయుక్తమైనది. ఖద్దరు బైండు.
మేనేజరు, ఆంధ్రగ్రంథమాల,
7, తంబుశెట్టి వీధి — జి. టి. మద్రాసు.

Morning Edition

ఆంధ్రపత్రిక

317536

తెలుగు మెలుగులు
గ్రంథకర్త: వేటూరి ప్రభాకరశాస్త్రి,
తెలుపదనము, తెలుగు సంప్రదాయాలు, తెలుగుభాష అవతరించిన విధము తెలుగు తేటదనము, తెలుగు కవితాపారమ్యము శాస్త్రిగారి పాతిక ముప్పయి సంవత్సరాల సాహిత్య కృషి ఇందులో మూర్తీభవించి యున్నది. వెల రు. 2/- తపాలాఖర్చులు 0-7-0.
ఆంధ్రగ్రంథమాల,
తపాలాపెట్టె 212, మద్రాసు.

The Andhra Patrika, Madras. } Regd. No.M. 1118 Vol 36 No. 177 THURSDAY 29th SEPTEMBER 1949 వెలఒకఅణా } Founder: K.NageswaraRao

రూపాయివిలువ తగ్గింపువల్ల అధికాహారోత్పత్తి ఉద్యమానికి దెబ్బతగిలే సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28: రూపాయి విలువను మార్చిన కారణంగా ఇండియా పాకిస్థానుల మధ్య ప్రారంభమై వాణిజ్య విషయకమైన పోరాటం భారత ఆహార పథకాలను దెబ్బతీసేటట్లు కనపడుతున్నది.

మనం ఆహారధాన్యాల విషయాలలో స్వయంపోషకం కావాలని నిశ్చయించుకున్నాము గాని, ఇప్పుడు ఈ రూపాయి మారకపు విలువలో మార్పువచ్చిన కారణంగా జనపనార, ప్రత్తి- వీటి విషయంలో గూడా స్వయంపోషకంగా వుండవలసిన అవసరం ఏర్పడుతున్నది. ఇప్పుడు ఈ పంటల విషయంలో ముందుదేనిలో స్వయంపోషక త్వాన్ని సాధిస్తే బాగుంటుంది అన్న విషయం ఇక్కడ అభిజ్ఞవర్గాలలో తీవ్రచర్చకు కారణమౌతున్నది.

జనపనార విషయంలోను, ప్రత్తి విషయంలోను మనం పూర్తిగా పాకిస్థాను మీద ఆధారపడి వున్న కారణంచేతనే పాకిస్థాను తన రూపాయి విలువను తగ్గించకుండా వూరుకొన్నది. అదీ కాకుండా ఈ వస్తువుల విషయంలో పాకిస్థానుమీద పూర్తిగా ఆధారపడి వున్నా కారణంగా మన జనపనార మిల్లులు, కొంతవరకు బట్టలమిల్లులు ఇప్పుడు నీళ్లల్లోంచి బయట పడ్డ చేపలవలెగా కొట్టుకుంటున్నాయి.

పోతే భారతదేశంలో ఆహారధాన్యాల కొరత వుంది అంటే దాన్ని ఇతర ప్రాంతాలనుంచి ఆ ధాన్యాలను తెప్పించుకొని సర్దుబాటు చేసుకోగల సావకాశం వుంది. కాని జనపనార, ముడిప్రత్తి విషయంలో అట్లా కాదు. అందువల్ల భారతప్రభుత్వం ఆహారధాన్యాల పంట క్రింద తెచ్చిన, తీసుకురాదలచుకున్న భూముల్లో కొన్నింటిని ఈ జనపనార, ప్రత్తి పంటలకోసం విడిచి పెట్టాలనివిషయజ్ఞులు అంటున్నారు.

రూపాయి విలువను తగ్గించిన కారణం చేత ఇతర దేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువుల ధరలు ఎంతమాత్రం పెరుగుదల చూపనని భారత ప్రభుత్వం అనటం చూస్తే ఇక్కడ చాలామందికి ఆశ్చర్యం కట్టుతున్నది. కాని కెనడానుంచి ఆస్ట్రేలియానుంచి వస్తున్న వార్తలను బట్టి చూస్తే వారు అప్పుడే తమ దేశంలో కొన్నికొన్ని వస్తువుల ధరలను తమ తమ ద్రవ్యాల విలువ తగ్గిన పరిమితికి దీటుగా ధరలను హెచ్చించినట్లు తెలియవస్తున్నది- ముఖ్యంగా గోధుమ ధరలను వీరు ఈ విధంగా పెంచారు.

అదీ కాకుండా ఇండియా ఈ సంవత్సరం ఆగస్టు నెలలో అంతర్జాతీయ గోధుమ వ్యవస్థతో ఒక ఒడంబడిక చేసుకున్నది. దీని జీవితం నాలుగు సంవత్సరాల దాకా వుంటుంది. ఈ ఒప్పందంలో ఇండియా దిగుమతి చేసుకోవలసిన గోధుమ, గోధుమ పిండిపిటి ధరలు స్పష్టంగా నిర్ణయింప బడివున్నాయి.

ఈ వ్యవస్థే కాకుండా ఇండియాకు, అర్జెంటీనా, రష్యాలు గూడా ఆహారధాన్యాలు సరఫరా చేసే సావకాశం వుంది. ఈ రెండు ఈ వ్యవస్థలో సభ్యత్వం గల దేశాలు కావు. ఇందులో అర్జెంటీనా డాలర్ ప్రాంతపు దేశం.

ఈ రెండుదేశాలు ఇండియా సరఫరాలకు తగినంతలో గోధుమను ఇవ్వగలవా అన్నది ఎప్పుడు ప్రశ్నగానేవుంది.

అంతర్జాతీయంగ వస్తువుల ధరలు పెరిగినంత మాత్రంచేత ఇండియా అంతరంగికంగా చలామణీలోవున్న ధరలు పెరగాలన్న నియమంలేదు. అట్లా పెరగకుండా ఇండియాప్రభుత్వం సబ్సిడీలు ఇస్తూంది. కాని ఇటువంటి సబ్సిడీలవల్ల బడ్జెటును గుణించడంలో తీవ్రసమస్యలు తలఎత్తుతాయి.

అక్టోబరు 8, 9 తారీఖులలో వివిధ రాష్ట్ర ఆహారమంత్రుల సమావేశం ఢిల్లీలో జరుగబోతున్నది. ఈ సందర్భంలో వారు ఆహారధాన్యాల ధరలు నిర్ణయం చేస్తారు.

వివిధ రాష్ట్రీయ కార్మిక మంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27: డిసెంబర్ 26, 27 తేదీలలో మైసూరులో, జస్టిస్ వరాం అధ్యక్షతన క్రింద వివిధ రాష్ట్రీయ కార్మిక మంత్రులు సమావేశ మగుదురు.

ఇండియాకు బ్రిటన్ సాంకేతిక సహాయం

ప్రధానమంత్రి అట్లీ హామీ

లండన్, సెప్టెంబరు 28. ఇండియా, పాకిస్థాన్, సింహళ దేశాలకు బ్రిటన్ సాంకేతిక సహాయం చేస్తూనేవుంటుందని ట్రూమన్ ప్రణాళిక నాల్గవ అంశాన్ని తయారుచేసిన ఒక మెమొరాండం లో క్లెమెంట్ అట్లీ స్పష్టంచేసారు.

ప్రపంచంలోవున్న దళిత దేశాలలో తమకు దగ్గరగావున్న దేశాలు కొన్ని వున్నాయని ఆయన అన్నారుగాని అవి ఏమాత్రం ఇందులో ఆయన పేర్కొనలేదు.

ఆయన ఈ నివేదికలో ఇండియా, పాకిస్థాన్, సింహళాలను గురించి ఈవిధంగా వ్రాసారు.

ఈ మూడు బ్రిటిష్ కామన్‌వెల్తులోని రాజ్యాలు కావడంవల్ల బ్రిటన్, ఇతర కామన్‌వెల్తు రాజ్యాలు తమ అభివృద్ధి కోసం మద్దత్తు ఇస్తాయని ఇవి అనుకుంటే అందు అసహజం ఏమీలేదు. కాని ఇండియావుందంటే ఏటా ఎంతో ఆహారధాన్యాన్ని దిగుమతి చేసుకుంటూ వుంటుంది. ఇకముందుగూడా అట్లా చేసుకుంటే ఏమీ లాభంలేదు. అందువల్ల ఏటా 30 లక్షల టన్నులచొప్పున పండిస్తూ దానికి, తిరిగి ప్రతిఏడూ 3 లక్షల 50 వేల టన్నుల ఆహారధాన్యాలను అదనంగా పండించి, చేరిస్తేనే, ఆదేశం తిట్టుకోవడం కష్టమైపోతుంది. అందువల్ల బ్రిటన్ ఇండియాకు అవసరమైన సాంకేతిక సహాయాన్ని చేస్తుంది. అందులో అనుమానం ఏమీలేదు.

పాకిస్థాన్ వుందంటే అది ఒక పరిశ్రమ అంటూగూడా లేకుండానే స్వతంత్ర రాజ్యంగా జీవితాన్ని ప్రారంభించింది. ఆదేశంలో పరిశ్రమల అభివృద్ధి అవసరమైన సాంకేతిక సహాయం లభించేటట్లు చూడవలసిన అవసరం వుంది.

సిలోనుకుగూడా సాంకేతిక సహాయం అవసరం. అందుకు తగు చర్యలను మేము తీసుకుంటాం.

చాంచ్‌రంగంలో యుద్ధవిరమణ సరిహద్దు నిర్ణయం: సమితి పరిశీలకులతో భారత పాకిస్థాన్ ప్రతినిధులు సరిహద్దుగీతను నిర్ధారణచేస్తున్నారు

సింధురాష్ట్రం నుంచి ముస్లిమేతరుల వలసప్రారంభం

పాకిస్థాన్ కాందిశీక ఆస్తిఅర్డినెన్సు నిర్దాక్షిణ్యంగా అమలుపరుస్తుండడమేయిందుకు కారణమట

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28: జులై నెలతో ఆగిపోయిన సింధురాష్ట్రం ముస్లిమేతరుల వలస మళ్ళీ ప్రారంభమైంది. పాకిస్థాను కాందిశీక ఆస్తి ఆర్డినెన్సును అమలపరచడమే యిందుకు మూలకారణం. 1947 సెప్టెంబరులో సింధునుంచి, హిందూ శిఖ్కు ప్రజల వలస ప్రారంభమైంది. ఆ వలస ఒక సంవత్సరం వరకు సాగి మొన్న జులైలో పూర్తిగా ఆగిపోయింది. జులై 26 న పాకిస్థాను కాందిశీక ఆస్తి ఆర్డినెన్సును ప్రకటించింది.

ఆగస్టులో 250 మంది వలస వచ్చారు. సెప్టెంబర్ నెల మొదటి 15 రోజుల్లో, దాదాపు వెయ్యిమంది సింధును వదలిపెట్టారు. అని భారత ప్రభుత్వ కాందిశీక పునరావాసశాఖోద్యోగి అన్నాడు. కాందిశీక ఆస్తి ఆర్డినెన్సును ఇహ కఠినంగా పాకిస్థాన్ అమలుపరస్తున్నదని, ముస్లిమేతరు డెవరైనా ఆస్తి విక్రయించనున్నాడని ఏ కొద్ది అనుమానం తగిలినా, వెంటనే ఆతని ఆస్తిని జప్తిచేసేస్తూన్నది. యీ విధంగా వందలాది ఇండ్లు సినిమాహాలు, పారిశ్రామికసంస్థలు సీలుచేసి వేయబడినాయని యితను అన్నాడు.

భద్రతామండలిలో భారతదేశ సభ్యత్వం

అమెరికా మద్దతు

లేక్‌సక్సెస్, సెప్టెంబర్ 27: సంవత్సరాంతంలో, కెనడా సభ్యత్వ విరమణవల్ల యేర్పడనున్న భద్రతామండలిలోని స్థానానికి భారతదేశం పోటీచేస్తుంది. భారతదేశానికి అమెరికా మద్దతుచేస్తుందని అధికారవర్గాలవల్ల తెలుస్తున్నది.

రజ్వీకి మరికొన్ని సౌకర్యాలు

సికింద్రాబాద్, సెప్టెంబరు 28 ప్రత్యేక న్యాయ విచారణ సంఘాధ్యక్షుడు జె. ఎ. పింటో, నేడు తిరుమల్‌ఘర్ బాధితులకు వెళ్ళి రజ్వీ నిర్బంధింప బడియున్న చోటుచూచారు. రజ్వీకి అదనంగా కొన్ని సౌకర్యాలు కల్పించుటకు యేర్పాట్లు చేసినట్లు తెలుస్తున్నది. రజ్వీ న్యాయవాది పింటోను కలుసుకొని కొత్తగా కల్పించవలసిన సౌకర్యాల విషయం చెప్పాడట.

సోవియట్ రష్యాపైటిటో ఆరోపణ

యుగస్లావియా సరిహద్దున సైన్యాల కేంద్రీకరణ: దేశంచుట్టూ కందకాల నిర్మాణం

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 27: రష్యన్ సైన్యాలు యుగోస్లావియా సరిహద్దులచుట్టూ కందకాలు తవ్వి ఆ యుద్ధాలు రుళిపిస్తూ, కర్యూనికి కాలు దువ్వుతున్నదని మార్షల్ టిటో నేటి రాత్రి ఆరోపణ చేసెను.

రష్యన్ నాయకులకు చిన్నజాతుల హక్కులను ముట్టడించడం పరిపాటి అయిపోయిందనీ, యుగోస్లావియాకు రష్యా ఇటీవల పంపిన అధిక్షేపణ లేఖలే ఈబ్రోన్ త్యానికి తార్కాణమనీ, మార్షల్ టిటో అనెను. "విభజించి పాలించు" అన్న పురాతన రోమన్ సామ్రాట్టుల సూక్తినే రష్యా బాల్కన్ రాజ్యాలలో అమలు జరుపుతున్నదనీ, యుగోస్లావియా పేరు ప్రతిష్ఠలగూరి రష్యన్ నాయకులు ఓర్వలేక పోతున్నారనీ, టిటో నిందించెను. విధివిహితమైన పవిత్రకార్యాలన్నీ తన మీద ఉండగా రష్యా వాటి నన్నిటినీ నిర్లక్ష్యంచేసి, ప్రజారాజ్యాలలో ప్రజారాజ్యాలకు తగవులు పెట్టడమే పనిగా పెట్టుకున్నది. అని టిటో విమర్శించెను.

సైన్యాల హెచ్చింపు

బెల్‌గ్రేడ్, సెప్టెంబరు 27 రష్యా యుగోస్లావియాకు సరిహద్దులోఉన్నప్రదేశాలలో ఒకటి రెండు డివిజను సైన్యం ఎక్కువ చేసిందని ఇక్కడ అభిజ్ఞవర్గాన్య అనుకుంటున్నారు.

ఆరు రష్యా డివిజనులలోని భాగాలు కొన్ని రుమేనియా, ఆస్ట్రియా హంగరీ దేశాలలో ఉన్నాయని తెలుస్తున్నది సైనిక వేత్తలు ఈ రష్యాసైన్య సంచలనానికి ఆట్టే ప్రాముఖ్యం ఇవ్వడం లేదు. ఇది అంతా యుగోస్లావియాను బెదిరించడంకోసమేనని వారు భావిస్తున్నారు.

భద్రతామండలిలో స్థానం

లేక్‌సక్సెస్, సెప్టెంబరు 27: భద్రతామండలి సభ్యత్వానికి రష్యా తోడ్పాటుతో అభ్యర్థిగా నిలబడుతున్న చెకోస్లవేకియాకు పోటీగా అమెరికా యుగోస్లావియాను బలపరచుటకు నిశ్చయించిందని అమెరికా ప్రతినిధివర్గానికి చెందినవి ఒక అధికారవర్గం సేను చెల్లడించింది.

చెన్నపట్నం నుంచి విజయవాడకు రైళ్ళు

మామూలు మార్గాన నేరి నుండి వెడుతున్నాయి

చెన్నపట్నం, సెప్టెంబరు 28 ఇక్కడినుంచి విజయవాడ పోయే రైలుబండ్లు నేటినుంచి యథాప్రకారం వస్తున్నాయి గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్, పాసింజర్లు, కలకత్తా మయిలు నేడు ఈ మార్గాన నే వళ్ళాయి.

ముతకనారవస్తువులపై పన్ను

80 నుండి 350 రూ ల వరకూ హెచ్చింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28: దేశంనుంచి ఎగుమతి అయ్యే కిత్తినారమీద విధిస్తున్న ఎగుమతి సుంకాన్ని టన్నుకు 80 దగ్గర నుంచి 360 రూపాయల దాకా పెంచ నిశ్చయించినట్లు భారత ప్రభుత్వ వాణిజ్య శాఖవారు నేడు ప్రకటించారు.

జనపనార, జనపనారతో తయారైన ఇతర సరుకులు విషయంలో ధరలు పెరగకుండా వుండేటందుకు గూడా ప్రభుత్వం తగినచర్యలు తీసుకొన్నదని, ఈ సందర్భంలో ఇండియాలో జనపనార వర్తకులు వాటిధరలు పెరగకుండా చూస్తామని హామీ ఇచ్చారని, మధ్య దారీలు లాభాలు పోసుకోకుండా తాము సులభమైన ఘరానా వర్తకులకే తమ సరకులను అమ్మగలమని అన్నారనికూడా ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

ఇప్పుడు కిత్తినార మీద ఎగుమతి పన్ను అధికం చేయడంలో పాకిస్థాన్ రూపాయివిలువ మారకపోవడం చేత అందుమూలంగా ఇండియా ఆర్థిక స్థోమత్తుకు వర్తకానికి దెబ్బతగల కుండా చేసే నిమిత్తమే ఈ చర్య తీసుకోవడం జరిగిందని, అందుకోసమై భారత ప్రభుత్వం తీసుకోదలచు చర్యల్లో ఇది మొదటిదని తెలుస్తున్నది.

సికింద్రాబాద్ సెప్టెంబరు 28: మెదక్ జిల్లా ఇమాల్పూరుకు చెందిన, సిపాయి నారాయణరెడ్డి (ఐ. ఎ. యం సి) కి హైదరాబాద్ ప్రభుత్వ 2500రూ ల మిలిటరీ పతకం క్రింద మంజూరు చేసింది.

హైద్రాబాద్‌కు భారతదేశంతో సంబంధం లేదనుకోరాదు

సంస్థాన ప్రొగ్రెసివ్‌పార్టీ సభలో దివాకర్ ప్రసంగం

హైదరాబాద్, సెప్టెంబరు 28. భారత ప్రభుత్వ సమాచారశాఖామంత్రి ఆర్. ఆర్. దివాకర్ ఈ వేళ పుదయం ఇక్కడి నిజామ్ కళాశాలలోని కన్నడ సంఘంలో ప్రసంగిస్తూ ఇలాగ అన్నారు. గత 150 ఏళ్లనుంచీ రాష్ట్రాలలోను, సంస్థానాలలోను ఒక ఐక్యత, సమానత్వము ఉండేవి కావు. కాని భారత ప్రభుత్వం గత 150 ఏళ్లలోను లేని, ఆ ఐక్యత, ఆ సమానత్వము సాధించగలిగింది. "గత రెండేళ్ళలోను హైదరాబాదులో జరిగిన సంఘటనలను బట్టి చూస్తే మనం చాలా అదృష్టవంతులం అనే చెప్పాలి.

స్వాతంత్ర్యం వచ్చిన తరవాత మనం అనేకమైన దుష్కరమైన సమస్యలు ఎదుర్కోవలసి వచ్చింది.

కాని మన నాయకుల రాజకీయ దక్షత వల్ల మనం ఆ సమస్యలన్నీ దాటగలగాము. మన నాయకులు సంస్థానాల సమస్య పరిష్కరించిన విధానం స్వాతంత్ర్యరాల తోలిభింప తగినది. దీనిని ఏ చరిత్ర కారులు విస్మరించలేరు. బహుశః మనకు తెలిసిన ఆరువేల ఏళ్ళ భారతదేశ చరిత్రలోను, సమైక్యత, సమానత్వము లేవనే చెప్పాలి. నేటికి మన భారత ప్రభుత్వం వీటిని సాధించ గలిగింది. ఆంగ్ల ప్రభుత్వ కాలంలో రాష్ట్రాల ప్రభుత్వంలో కొంత సమానత్వం వచ్చింది. కాని సంస్థానాలలో రకరకాల పరిపాలనా విధానాలు అమలులో ఉండేవి. కాని స్వాతంత్ర్యం రాగానే సంస్థానాధిపతులు గూడా పరిస్థితులు గమనించి వాటికి అనుకూలంగా మారిపోయి మర్యాదగ తిప్పుకున్నారు.

ఈ విషయంలో ఒక మాట చెప్పాలి. హైద్రాబాదుకు, భారతంలో విలీనమైన సంస్థానాలకు కొంచెం తేడా ఉంది. కాని హైదరాబాదు కూడా మిగిలిన సంస్థానాల మార్గం అనుసరించ గలదని విశ్వసిస్తున్నాను. బ్రహ్మాండమైన సహజ సంపత్తు ఉండడంవల్ల హైదరాబాదు ఇంకా ముందడుగు వెయ్యగలదనికూడా అనుకుంటున్నాను."

తమ ప్రసంగం ముగిస్తూ ఆర్. ఆర్. దివాకర్ విద్యార్థులను ఈవిధంగా ఉద్బోధించారు. "మీరందరు జీవితంలో శాస్త్రీయదృక్పథం బాగా అలవరుచుకోవాలి. సంఘంవల్ల మీకు కొంత మేలుకలిగింది. మీరు మీ సంఘానికి అంతకంటే ఎక్కువ మేలు చేకూర్చాలి."

ఆర్. ఆర్. దివాకర్ ఈ ప్రసంగానికి పూర్వం ఉస్మానియా విశ్వవిద్యాలయంలోకూడా ప్రసంగించారు. ఆ ప్రసంగానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు నవాబ్ అలియావర్‌జంగ్ అధ్యక్షత వహించారు. ఆర్. ఆర్. దివాకరి తమ ప్రసంగంలో ఇలాగా చెప్పారు. "స్వాతంత్ర్యం వచ్చినతరవాత ప్రపంచంలో మనదేశం హోదా పెరిగింది. 1951 లో భారతదేశంలో 18 కోట్లమంది ఓటరులు తమ ప్రతినిధులను ఎన్నుకుంటారు. ఈ దృష్టితోచూస్తే భారతదేశం ప్రపంచ ప్రజాస్వామ్యాలకల్లా గొప్పదవలసి ఉన్నది. భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానం వహించాలి. మనం అంతా భారతదేశం ప్రజాస్వామ్యం నడిపించడానికి తగిన విద్యావ్యాప్తి కూడా చెయ్యాలి. మనం కూడా విజ్ఞానం ఆర్జించాలి.

ఆ నిమ్మట హైదరాబాదులో ప్రొగ్రెసివ్ గ్రూపుకు చెందిన థాగ్ హైదరాబాదు ప్రజలకు విముక్తి కలిగించిన భారత ప్రభుత్వాన్ని అభినందిస్తూ సైనిక ప్రభుత్వం ఏర్పరచడం మాత్రం బాగా లేదనీ, మిగిలిన సంస్థానాల లోలాగ హైదరాదాదులో కూడా ప్రజాప్రతినిధుల ప్రభుత్వం ఉండాలనీ అన్నారు.

మరగా భారతదేశంతో హైదరాబాదుకు సంబంధ మేమీలేదని అనుకోరాదు. సంస్థానం భారత యూనియన్‌లో అంతర్భాగమైపోయింది.

(3 వ పేజి చూడుడు)

యుద్ధంలో అయిన ఖర్చునుకొంత స్టర్లింగ్ బాకీనుంచి మినహాయించాలి

బ్రిటిష్ ప్రభుత్వానికి చర్చిల్ సూచన

లండన్, సెప్టెంబరు 28: యుద్ధకాలంలో ఇండియాలోను, ఈజిప్టులోను, ఇంకా ఇతరదేశాల్లోను బ్రిటన్‌కు అయిన ఖర్చులను ఆ యా దేశాల జమకువున్న స్టర్లింగు నిల్వలలోంచి రాబట్టుకోవాలి. అని నేడు కామన్సులో పోను విలువ తగ్గించడాన్నిగూర్చి జరుగుతున్న చర్చ సందర్భంలో ఒక సవరణ ప్రతిపాదిస్తూ అన్నారు.

ఇదివరకే బ్రిటన్ ఆదేశాలకోసం చాలా రక్తాన్ని ధారపోసిందని, ఇకముందు అట్లా రక్త ధారపోయగలంతటి ఆరోగ్య స్థితి బ్రిటన్‌కు లేదని అంటూ చర్చిల్ ఈ సందర్భంలో అలంకారోక్తికి దిగారు.

కాగా ఇప్పటికీ దేశాలకు కావలసినవస్తు నిచయాన్ని తయారుచేయడంలో బ్రిటిషు కార్మికులు వూరికేమీ సతమైపోతూ వుంటే, ఇందుకు బదులుగా ఆ దేశాల నుంచి లభించేది ఏమీ లేకపోగా, ఒక్కకలం పోటుతో ఈ వ్యవహారం అంతా తీరుమానమై పోతోంది. అంటే బ్రిటిషు కార్మికుల ఇంత కష్టమునూ, ఆ స్టర్లింగు నిల్వల పేరుతో వున్న దాంట్లోంచి ఒక్క మినహాయింపుతో చెల్లుబడి అవుతున్నది. ఇందులో తిరిగి ప్రతిఫలం వచ్చేది ఏమీలేదు. నిజానికి వర్తకం అంటే మారకం, కాని ఇందులో వర్తకమూ లేదు. మారకమూ లేదు. మన దేశంలోంచి ఎంతో బయటకు పోతుంది. అవతలినుంచి ఒక్క దమ్మిడీ గూడా తిరిగి రాదు.

ఆర్థిక విషయాలపై హేగ్ సమాలోచనలలో ప్రతిష్టంభన

సమితి సామరస్య సంఘం రాజీ ప్రతిపాదన చేసే సూచన

హేగ్, సెప్టెంబరు 28: హేగ్ సమావేశంలో ఆర్థిక విషయాలను పురస్కరించుకొని ఇండోనీషియన్‌లకు, డచ్చివారికి మధ్య ఏర్పడిన ప్రతిష్టంబనాన్ని తొలగించే నిమిత్తి ఐక్యరాజ్య సమితి ఇండోనీషియన్ కమిషన్ ఒక రాజీ విధానాన్ని సూచించ నున్నదని విషయజ్ఞులు అంటున్నారు.

ఈ వారాంతంలో హేగ్ సమావేశ సారథ్య సంఘం వారు వివిధ ఉపసంఘాల అధ్యక్షులనితోను, ఇండోనీషియన్ కమిషన్ సభ్యులతోను ఈ విషయాన్నిగూర్చి చర్చించగలరని గూడా తెలుస్తున్నది.

అప్పులు, ద్రవ్యవిధానం, రక్షణలు, జాతిపరం చేయడం మొదలైన విషయాల మీద వారికి వీరికి అభిప్రాయభేదాలు పొడచూపి, రౌండ్ టేబుల్ సమావేశ కార్యక్రమం స్తంభించిపోయింది.

ఈసమస్యలవల్ల తీవ్ర అవరోధం కలుగుతూవున్నా, ఈ అవరోధాన్ని ప్రతిష్టంభన అనేందుకు వీలులేదని, అన్ని పార్టీలు ఇంకా ఈసమస్యా పరిష్కారంకోసం కృషిచేస్తూనే వున్నాయని ఈసమావేశంలో పాల్గొంటున్న వివిధ ప్రతినిధి వర్గీయులు అంటున్నారు.

కమ్యూనిస్టు డిటెన్యూల మొత్తం సంఖ్య

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28: జూన్ 30 వ తేదీ నాటికి దేశం మొత్తంమీద జైళ్లలో డిటెన్యూలుగాఉన్న కమ్యూనిస్టుల సంఖ్య 2500. శిక్షవిధింపబడినవారి సంఖ్య 119. రాష్ట్రాలవారీగా మద్రాసులో 640 మంది బొంబాయిలో 350 మంది ప. బెంగాల్‌లో 500 యు. పి. 230 తూ. పంజాబు 250 బీహార్ 190 సి. పి. బీరార్ 100 అస్సాం 89 బరిస్సా 89 ఢిల్లీ 5 తీరుగాక హైదరాబాద్‌లోగూడా చాలామంది డిటెన్యూలుగా ఉన్నారు.

దక్షిణ దేశంలో గొప్ప విడుదల
29-9-49 గురువారం నుండి ప్రారంభం
ప్రత్యేక కళలవు ప్రదర్శనం
'దిల్-కి-దునియా'
(హిందీ)
నటించినది: మజహార్ ఖాన్, మునవార్ సుల్తానా, జస్వంత్, గీతాబాలి
కథకు ఆశ్చర్యపోతారు. సంగీతానికి ముగ్ధులౌతారు.
వెల్లింగ్టన్ (మద్రాసు)
రోజూ 3 ఆటలు మ. 3-15, సా. 6-30, రా. 9-30 గంటలకు
రు 2-8, రు 1-14-0 తరగతుల టిక్కెట్లు ముందుగా ఉ. 10-30 గంటల నుండి థియేటరువద్ద కొనుక్కొనవచ్చును.

జోధ్‌పూర్ కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్.
(జోధ్‌పూర్ సంస్థానములో ఇన్‌కార్పొరేటు చేయబడినది. మొదర్లబార్యత పరిమితమైనది.)
హెడ్డాఫీసు: జాలోరి గేట్, జోధ్‌పూర్. చేర్మన్: నారాయణ లాల్ బన్‌షీ లాల్.
జారీచేసిన మూలధనం రు 1,00,00,000 | చెల్లించబడిన మూలధనం రు50,00,000
రిజర్వు ఫండు రు 5,00,000
సేవింగ్సు బ్యాంక్ అకౌంటు:- సేవింగ్సు బ్యాంకు అకౌంట్లమీద 5 రూపాయల భాగ్యములో రు 20,000/-ల వరకు, రోజువారీ నిలవలమీద సాలుకు 1% వంతున గాని కనీసపు నెలసరి నిలవలమీద సాలుకు 1½% వంతున గాని, డిపాజిటర్ల యిష్టప్రకారము వడ్డీ యివ్వబడును. సరసమైన రేట్లలో కొద్దికాలములకు డిపాజిట్లు అంగీకరింపబడును. అన్నిరకముల బ్యాంకింగ్ వ్యాపారము చేయబడును.
మద్రాసు బ్రాంచి,
26, గోవిందప్ప నాయక్ స్ట్రీట్.
సికింద్రాబాద్ బ్రాంచి,
కింగ్సవే, సికింద్రాబాద్ (నార్త్)
సి. హెచ్. దివాన్జీ,
మేనేజరు.

గంటల పంచాంగం

విరోధి సం॥ఆశ్వయుజ శు॥ అష్టమి
1949 సం॥ సెప్టెం॥ 29 గురువారం
శు॥అష్టమి రా॥9-34 మూ॥ప॥11-12 వర్జ్యం
ఉ॥9-37 ల॥11-12 శు॥

శు॥ నవమి సెప్టెం॥ 30 శుక్రవారం
శు॥ నవమి రా॥9-36 పూ॥పా॥ప॥11-36 వర్జ్యం
పా॥7-58 ల॥9-38 శు॥ మహానవమి

ఆంధ్రపత్రిక
విరోధి సం॥ ఆశ్వయుజ శు॥ అష్టమి
గురువారం

చైనా ఫిర్యాదు

చైనా జాతీయ ప్రభుత్వము క్రమ క్రమముగ స్వదేశమున తన ప్రాపకమును, విదేశములందు తన ప్రతిష్ఠను కోల్పోవుచున్నదని కమ్యూనిస్టుసేనలు గత అయిదారు మాసములలో సాధించిన అద్భుత విజయములు, అమెరికా ప్రభుత్వ విదేశాంగశాఖ ప్రకటించిన శ్వేత పత్రము ఎట్టి సందేహమునకు అవకాశములేకుండ స్పష్టము చేసినవి. చాంగ్‌కైషేక్, కుమింటాంగ్ అధిష్ఠానవర్గము ఏమి చేసినను అఖిల చైనా కమ్యూనిస్టు రిపబ్లిక్ స్థాపనమును నివారించుటకు సాధ్యముగాని పరిస్థితులు చైనా యందేర్పడినవనుటకు గతవారము ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశమున చైనా ప్రతినిధివర్గ నాయకుడు డాక్టర్ సియాంగ్ ప్రసంగమె నిదర్శనము. ఐక్యరాజ్య సమితి ప్రమేయము కల్గించుకొని, ఈ సమస్యను ఆమూలాగ్రము చర్చించినంత మాత్రమున పరిస్థితులు చక్కబడవు. అయినను చైనా జాతీయ ప్రభుత్వము తన దుస్థితికి సోవియట్ రష్యా విధానమె కారణమని, 1945 ఆగస్టు 14 వ తేదీన ఉభయులు చేసుకొనిన మైత్రీ ఒడంబడికను రష్యా ఉల్లంఘించుచున్నదని, ఐక్యరాజ్య సమితి ఈ సమస్యను విచారింపవలెనని డాక్టర్ సియాంగు ఫిర్యాదు దాఖలుచేసెను. ఇట్టి ఫిర్యాదులవలన చైనాకు కలుగు ప్రయోజనముకంటె నష్టమే అధికము.

సమితి న్యాయాన్యాయముల విచారించి యథార్థముగ నిష్పక్షపాతమైన తీర్పునే ఇచ్చినను రష్యా తన విధానమును మార్చుకొనదు. చైనా కమ్యూనిస్టులు తమ లక్ష్యమును- అఖిల చైనా కమ్యూనిస్టు రిపబ్లిక్ స్థాపన - విడనాడరు. డాక్టర్ సియాంగు ఆరోపణలకు సమాధానముగ రష్యా విదేశాంగ మంత్రి విషిన్‌స్కీ సమితి సర్వసభ్య సమావేశమున చేసిన దీర్ఘ ప్రసంగమె ఈ విషయమును స్పష్టము చేసెను. ఏ దేశము చైనా స్వాతంత్ర్యమును గుర్తింపని రోజులలో, తాము స్వతంత్ర చైనాను పరిగణించి, చైనా స్వాతంత్ర్యమునకు భంగకరమైన పూర్వము జార్ కాలమున జరిగిన ఒడంబడికలను రద్దుచేసితిమని విషిన్‌స్కీ తమ 'చైనా అభిమానమును' ప్రకటించెను. ప్రస్తుతము చైనాలో ఒక భాగమును పాలించుచున్న కుమింటాంగు పక్షము అమెరికా, బ్రిటన్ ప్రభుత్వముల సానుభూతిని కూడ కోల్పోయెను. బ్రిటిష్ విదేశాంగమంత్రి బెవిన్ చైనాలో ఎట్టి ప్రభుత్వమున్నను తమకు విమిత్తములేదని, అయితే చైనా కొన్ని అంతర్జాతీయ ఒడంబడికలు కుదుర్చుకొనియుండెననియు, అవి మాత్రము పాటింపబడవలెననియు ప్రకటించియుండెను. అమెరికా విధానము ఇదివరకే స్పష్టము చేయబడెను.

ఈ పరిస్థితులలో చైనా సమస్యను ఐక్యరాజ్యసమితి ఏ విధముగ పరిష్కరింపకలుగునో ఊహకుకూడ అతీతముగ నున్నది. చైనా జాతీయప్రభుత్వ ఫిర్యాదు సమితి చర్చనీయాంశములలో చేరకపూర్వమే నవ చైనా ప్రజా రిపబ్లిక్ ఏర్పడవచ్చును. అక్టోబరు 16 వ తేదీన-అది చైనాకు చాల ముఖ్యమైనరోజు - రిపబ్లిక్ స్థాపన పూర్తికాగలదని మోసిటుంగు ప్రకటించెను. సోవియట్ రష్యా వెంటనే ఆ ప్రభుత్వమును పరిగణింపవచ్చును. బ్రిటన్, అమెరికా తదితరదేశములు కమ్యూనిస్టు చైనా రిపబ్లిక్‌తో సంబంధము పెట్టుకొనవచ్చును. ఏటన్నింటి వలన చైనా సమస్యాపరిష్కారము సుకరముగాక, అసలు సమస్య క్లిష్టమగును.

రాజీకి అవకాశముండి, అంతర్యుద్ధ విరమణ సాధ్యమైనపుడు కుమింటాంగు, కమ్యూనిస్టు పక్షములు భిన్నమార్గముల ననుసరించెను. ఇటీవల చాంగ్‌కైషేక్, దూరప్రాచ్యమున కమ్యూనిస్టు ముప్పును ఎదుర్కొనుటకు చేయుచున్న ప్రయత్నముల వలన, రాజీకి ఏమాత్రము అవకాశము వుండినను, పూర్తిగ తొలగిపోయెను. ఒక దేశమునందలి రెండు పక్షముల కేర్పడిన వివాదములను ఇంతవరకు, వేటిని సమితి పరిష్కరింపలేదు. భిన్నదేశములకు సంబంధించిన వివాదములే సమితి ఏర్పడినప్పటినుండియు, చర్చనీయాంశముల జాబితాను మించిపోలేదు. సమితి ప్రమేయము వలన అనేక సమస్యలు, ముఖ్యముగ కాశ్మీరు సమస్య మరింత క్లిష్టమైనది చైనాజాతీయప్రభుత్వమునకు సమితి సామర్థ్యము తెలియకపోలేదు. ఇట్టి సందర్భములలో తన 'తగాయిదా'ను సమితికి నివేదించుటలో చైనాజాతీయ ప్రభుత్వము వివేకముతో ప్రవర్తించినదనుటకు వీలులేదు.

మసీదులముందు మేళతాళాలు

ప్రభుత్వానికి కడపపుర జనసంఘం విజ్ఞప్తి

కడప, సెప్టెం 27 ఈ వూళ్ళో మసీదులు ఎక్కువగా వుండడంచేత మేళతాళాలతో హిందువుల ఊరేగింపులు జరిపేటప్పుడు పలుసారులు మేళాలు ఆపవేయవలసి వచ్చుచున్నదని ఇదిచాలా ఇబ్బందిగావున్నదనిహైదరాబాదులోవలెనేఇక్కడకూడ మేళతాళములతో హిందువుల ఊరేగింపులు నిర్బంధముగా బజార్లలో పోవుటకు వీలుకలిగించవలెనని పురజనసంఘం తరపున కె. సీతారామయ్యగారు ప్రధానికి, న్యాయశాఖామంత్రికీ, జిల్లా మేజస్ట్రేటుకూ విజ్ఞాపనలు పంపిరి

జిల్లా కలెక్టరు మాధవరావు నాయుడుగారు హిందువులను ముస్లిములను సమావేశపరిచి ఈవిషయమై సంప్రతించిరి సీతారామయ్యగారు ఆసమావేశంలో దసరా సందర్భంలో మసీదుల ముందుగా మేళతాళాంతో వెళ్ళుటకు అంగీకరించవలెనని విజ్ఞప్తిచేసిరి. కలెక్టరుగారు సంప్రదింపుల అనంతరం మసీదులలో సాయంత్రం 5 గంటలకు ప్రార్థనలు జరిగేటప్పుడు చుట్టుపట్ల 50 గజాలలో మేళతాళాలు చేయరాదని ఉత్తరువు చేసిరి. ఇందుకు సుముఖులుకాని హిందువులు ప్రభుత్వానికి అప్పీలు చేయుచున్నారు. (స్వ॥)

ఏలూరులో కమ్యూనిస్టు కార్యాలయాలకు సీళ్లు

ఏలూరు, సెప్టెం 28 ఇక్కడి తూర్పు వీధిలోగల పశ్చిమ గోదావరిజిల్లా కమ్యూనిస్టుపార్టీ, క్రీడాయూనియన్ కాంగ్రెస్ భవనాలకు పోలీసువారు నిన్న సీళ్ళు వేశారు

"కామన్వెల్తు పద్ధతిలో హాలండు ఇండోనీషియా సంబంధాలేర్పడాలి"

మహమ్మద్ రుమ్ సూచన

హేగ్, సెప్టెంబరు 27 భావి ఇండోనీషియా యొక్క ఆర్థిక విధానంగురించి ఆర్థికకమిటీవారు తయారుచేసిన రిపోర్టుపై హేగ్ రౌండుటేబిలు సమావేశానికి చెందిన సార్వభౌమ సంఘంవారు ఒక్క అడుగు ముందుకు వేయలేదు.

డచ్చివారికీ ఇండోనీషియావారికీ గల వ్యత్యాసాలు మరింత సూక్ష్మంగా పరిశీలించి, సామరస్య విధానం సూచించడానికి ఆర్థిక కమిటీకి చెందిన 9 మంది సభ్యులు ప్రత్యేక కమిటీగా నియమించబడ్డారు. వీరు రాజీపద్ధతి ఆలోచించగలిగితే సార్వభౌమ సంఘంవారు శుక్రవారంలోపునే సమావేశమై ఈ సమస్యను చర్చించవచ్చు. ఉభయపక్షాలకు చెందిన ఉన్నతవర్గాలవారు ఈ వారంలోనే సమావేశమై వ్యత్యాసాలు సవరణ చేస్తారని కూడా నేడొక వార్త తెలిసింది.

రిపబ్లికను పక్షంతరపున మహమ్మదు రుమ్ మాట్లాడుతూ, సంపూర్ణ ఆర్థిక స్వాతంత్ర్యం లేనిదే తన దేశంవంటి కొత్తదేశం ఆర్థిక నిర్మాణం సాగించి జీవనప్రమాణం పెంచుకోజాలదనీ, ఇండోనీషియాలో డచ్చివారికి విశేషమైన ఆర్థిక సంబంధాలుండడమూ, రెండుదేశాలమధ్య సామరస్యం అవసరం కావడము నిజమే అయినప్పటికీ, ఈ కారణంగా ఇండోనీషియా కాళ్లుచేతులు ఆర్థికంగా కట్టివేసే మరణులూ రక్షణలూ ఏర్పాటుచేయడం భావ్యంకాదనీ, ఇండోనీషియా డచ్చివారితో జరిపే సహకారం స్వేచ్ఛగా బుద్ధిపూర్వకంగా పరస్పర లాభంకోసం జరగాలనీ, అది సంప్రతింపుల ద్వారా సాధ్యమవుతుందికాని, ఒడంబడికల ద్వారా కాదనీ, బ్రిటిషు కామన్వెల్తు ఒడంబడికలమీదా పూచీలమీదా కాక సంప్రదాయాలపై ఆధారపడ్డ శ్రేష్ఠ హాలండు ఇండోనీషియాలమధ్య సంబంధాలు కాలక్రమాన సత్సంప్రదాయాలపై నెలకొనాలనీ, అధికార ఒడంబడికలకన్న సద్భావాలు బలమైనవనీ, డచ్చివారు ఇండోనీషియాలో అట్టి సద్భావాలు నిర్మించాలనీ, 7 కోట్ల ఇండోనీషియా ప్రజల స్వాతంత్ర్యానికి భంగం కలగకుండా ఇండోనీషియా ఆర్థికాభివృద్ధిలో డచ్చివారు ప్రముఖపాత్ర నిర్వహించవచ్చునని అన్నారు.

అధికార ప్రదాన ప్రణాళిక

అధికార ప్రదానప్రణాళికారచన ఇంకా ఆరంభంకాలేదు. ద్రవ్య, ఆర్థిక, సైనిక, సాంఘిక వ్యవసాయ సమస్యలపై సామరస్యం కుదిరితేనేగాని దీనిరచన ఆరంభం కాదట.

ఇండోనీషియా యూనియను శాసనం పూర్తి అయిన తరువాత దానిని ఐక్యరాజ్య సమితి 102 వ ఆర్టికలు క్రింద రిజిస్టరు చేయడానికి అవకాశం ఉంటుందని స్పష్టంగా తెలుస్తున్నది. ఈ పనిని డచ్చివారు చేసిపెట్టనిచో, ఇండోనీషియాకు సభ్యత్వం లేదుగనుక మరేదేశమైనా చేసిపెట్టవచ్చును.

హాలండురాణి ఇండోనీషియా యూనియనుకు పెద్దగానూ, ఉభయదేశాల బేధమైత్రికి చిహ్నంగానూ ఉంటుంది.

ఉభయదేశాలవ్యత్యాసాలు విచారించడానికి "మంత్రులసలహామండలి" ఏర్పరచడానికి బదులు "మంత్రులసమావేశం- ఏర్పరచడంలో డచ్చివారు చాలా ఔదార్యం చూపారట!

ఈ మంత్రుల సమావేశంలో ఉభయపక్షాలకు సమాన ప్రాతినిధ్యం ఉంటుంది. ఈ సమావేశంలో కలిగే అభిప్రాయ భేదాలను పరిష్కరించడానికి పరిష్కార న్యాయస్థానం ఉంటుంది అందులో ఉభయపక్షాలకు చెందిన న్యాయమూర్తులు సమ సంఖ్యలో ఉంటారు. ఇక్కడకూడా ప్రతిష్టంభన ఏర్పడితే అంతర్జాతీయ న్యాయస్థానంనుంచి న్యాయమూర్తిని పిలిపించి ఆయన వోటుతో నిర్ణయం జరుపుతారు.

ఉభయ పార్లమెంటులమధ్యా సమావేశం జరగడానికికూడా ఒడంబడికలో అవకాశం కల్పించబడింది. మొదటి సమావేశం అధికార ప్రదానానంతరం 8 నెలలలోగా జరుగుతుంది. ఈ సమావేశాలలో చర్చలు మాత్రమే జరుగుతవి గాని నిర్ణయాలు జరుగవు

ఒడంబడికలో సైనిక సంబంధాలను గురించి ఉదహరించబడలేదు. ఈ ఒడంబడిక సైనిక ఒడంబడిక కాదని ఉభయపక్షాలవారూ స్పష్టంగా అనుకున్నారట. ఉభయుల మధ్యజరిగే సైనిక ఒడంబడిక ఏదో, ఇండోనీషియా స్వతంత్రమైన తరువాతనే జరగుతుందట.

యూనియను సంబంధాన్ని తెగతెంపులు చేసుకోవడం గురించికూడా ఒడంబడికలో ఉదహరించలేదట "చిరమైత్రి" అన్నమాట. ఇండోనీషియా సర్వస్వాతంత్ర్యానికి అడ్డురాదని రిపబ్లికను అంటున్నారు.

"డచ్చివారిదొంగయెత్తు"

రిపబ్లికను ప్రతినిధి హెచ్చరిక

షిపోల్ (హాలండు), సెప్టెంబరు 27 ఆర్థికవిధానాలద్వారాడచ్చివారుఇండోనీషియాపై తమ ఆధిపత్యాన్ని పరోక్షంగా సాగించడానికి ఎత్తులు వేస్తున్నారనీ, ఈ ఎత్తులను ఇండోనీషియా రిపబ్లికువారు సహించరనీ, ఐక్యరాజ్య సమితిలోని ఇండోనీషియా రిపబ్లిక్ ప్రతినిధి లాంబర్టస్ ఎస్. పాలార్ నేడిక్కడచెప్పారు.

"హేగ్ రౌండు టేబిలు సమావేశంలో ప్రతిష్టంభన ఏర్పడితే నేను ఇండోనీషియా సమస్యపై ఐక్యరాజ్య సమితిలో తప్పక చర్చ లేవదీస్తాను", అని ఆయన హెచ్చరించారు. ఆర్థికచర్చలలో చాలా చిక్కులు కలగవచ్చునని ఆయన అన్నారు.

రెండు మాసాలుగా సాగుతున్న రౌండుటేబిలు సమావేశంలో డచ్చి ఇండోనీషియా నాయకులు ఇండోనీషియా ద్వీపసమూహం భవితవ్యం గురించి చర్చిస్తున్నారు. అక్కడ స్వతంత్ర సంయుక్త రిపబ్లికున్నూ, హాలండుకున్నూ యూనియను ఏర్పాటు కానున్నది

ఈ చర్చలు ఫలప్రదంగా నడిస్తే ఐక్యరాజ్యసమితిలో చర్చ జరపనవసరం ఉండదనీ, సాధ్యమైనంత త్వరలో ప్రాచ్యదేశాలమధ్య సన్నిహిత సహకారం సాధించవలసి ఉన్నదిగనుక ఈ చర్చలు త్వరగా సాగడం అవసరమనీ, ఇండోనీషియాను గురించి తుదినిర్ణయం జరిగేలోపుగానే సహకార యత్నాలు అరంభించవచ్చుననీ పాలార్ అన్నారు.

"డచ్చివారికున్నంత స్వాతంత్ర్యం మాకూ కావాలి ఈ స్వాతంత్ర్యంలో ఏభాగం యూనియనుకు సంక్రమించేదీ తరువాత నిర్ణయించవచ్చును. ఈ యూనియను హాలండుకూ, ఇండోనీషియాకూ కూడా లోబడినదై ఉండాలి," అని పాలార్ ఉద్ఘాటించారు.

తాయన హాలండులో ఒకవారం ఉంటారు.

చేరరాని ఊళ్లో, అందరానిమనిషిని

తనస్థితిని వర్ణించుతూ బెర్నార్డ్ షా

లండన్, సెప్టెంబర్ 26: 'నేను చేరరాని ఊళ్లో, అందరాని మనిషిని' అని బెర్నార్డ్ షా వెనక ఒకసారి అన్నారు. ఇప్పుడు యీ మాటలు ముమ్మాటికి నిజమై తీరినై. ఎందుచేతనంటే ప్రయాణీకులు ఎక్కువగా లేని కారణంగా సెంటు లారెన్సుప్రాంతంలో ఈయన ఇంటికి చేరువగావున్న రైల్వే స్టేషనును ఎత్తివేశారు.

నగరి ఫిర్కాలో అభివృద్ధి కార్యక్రమము

నగరి, సెప్టెంబరు 25 ఈ ఫిర్కా అభివృద్ధి సంఘ సమావేశము నిన్న నిచ్చట, జిల్లా కలెక్టరు ఎన్. సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతను జరిగెను జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, ఫిర్కాలోని ప్రముఖ రైతులు నచ్చిరి.

పన్నూరులోని చర్మపరిశ్రమ అభివృద్ధికి సిబ్బంది కర్చులకుగాను ఫిర్కా అభివృద్ధిధ్రువండి రు 200/- నిరాశ మొదగబడెను.

జిల్లా వ్యవసాయ అధికారి పచ్చిఆకు ఎరువులవల్ల కలిగే లాభములను పేర్కొంటు, వాటిని పొలాలకు వుపయోగించే విధానం వివరించారు.

హైవేసు యింజనీరు కూట్లాడుతూ గోవిందప్పనాయుడు కండ్రిగ రోడ్డుపని పూర్తిఅయినదని, మాంగాడురోడ్డుపని శీఘ్రంలో పూర్తి కానున్నదని, యీ రోడ్లకు యింతవరకు రు 6700/- ఖర్చు అయినదని, 11 బావులలో రెండుబావుల పనిమాత్రం జరుగకున్నదని మిగిలినవన్నీ పూర్తి కావచ్చినవనీ తెలిపిరి.

ఫిర్కా అభివృద్ధి శాఖాధికారి గత మాసంలో జరిగిన కృషిని సమీక్షిస్తూ ఒక నివేదికను చదివి అధ్యక్షులకు సమర్పించారు (స్వ. వి.)

భారతదేశ ఎగుమతి దిగుమతి వ్యాపారంలో మార్పులు

కేంద్రప్రభుత్వానికి వర్తకప్రముఖుల సూచనలు; ఢిల్లీ సమాలోచనల ముగింపు

ఢిల్లీ, సెప్టెంబరు 27: ఇండియా ప్రభుత్వము రూపాయియొక్క డాలరు మారకం రేటును తగ్గించుకొన్నందువల్లను పాకిస్తాను ప్రభుత్వము మాత్రము తమ రూపాయి మారకపు రేటును తగ్గించకపోవుటవల్లను ఏర్పడిన నూతన పరిస్థితులలో భారతదేశపు ఎగుమతులయందును దిగుమతులయందును ఏ విధముగా మార్పులు ఉండవలెననే విషయమై ఆలోచించుటకు ఇండియా ప్రభుత్వ ఉపప్రధాని సర్దారు పటేలు ఒక ఇష్టాగోష్ఠి సమావేశమును ఢిల్లీలో ఏర్పాటు చేసెను. వర్తక ప్రముఖులు హాజరై విషయములను చర్చించి ఏకగ్రీవముగా ఒక అభిప్రాయ నిర్ణయము చేసిరి. ఈ నిర్ణయమును ఇండియా ప్రభుత్వ మంత్రివర్గము తాలూకు ఆర్థిక వ్యవహార కమిటీకి నివేదించిసదరు వ్యవహారకమిటీతోకలిసి రేపుచర్చించెదరు నేటిసమావేశం నకుఉపప్రధాని సర్దారుపటేలుగాని, ఖజానాశాఖామంత్రిగాని వ్యాపారశాఖామంత్రిగాని హాజరుకాలేదు.

జనపనార ఎగుమతుల విషయమున్నూ ప్రతి ఎగుమతుల విషయమున్నూ చర్చింపబడెను. వాటికి సంబంధించిన రవాణా లెక్కలవివరములు క్రోడీకరింపబడెను. దిగుమతుల కంట్రోలువిషయమున్నూ ఎగుమతులకుంకముల రేట్లవి షయము న్నూ జనపనారకన్నైరా ఆయా రవాణాసరకుల గరిష్ట కనిష్టధరల విషయమున్నూ నేడు జరిగిన వర్తకప్రముఖుల యొక్కయు ప్రభుత్వ వ్యవహారప్రతినిధుల యొక్కయు సమావేశములో చర్చింపబడెను పాకిస్తాను ప్రభుత్వము తన రూపాయియొక్క మారకపురేటును తగ్గింపకపోయినందుకు పాకిస్తానుకు ఏ విధంగా ప్రతిక్రియచేయవలెనో నేటి సమావేశంలో చర్చింపబడినది.

వాషింగ్టన్, సెప్టెంబరు 28 బర్మా అమెరికా ప్రభుత్వాలు పరస్పర విమాన రవాణా ఒడంబడికను చేసుకున్నట్లు నేడు అమెరికా విదేశశాఖ అధికారప్రకటన చేసింది. బర్మా - అమెరికాలమధ్య ఇట్టి ఒప్పందంజరగడం ఇదే ప్రథమం.

ఫ్రెంచి మంత్రి వర్గంలో తీవ్ర ప్రతిష్టంభన

ప్రాంకువిలువ తగ్గింపు ఫలితం: అధ్యక్షుని రాజీ ప్రయత్నం

పారిస్, సెప్టెంబరు 28 ఇప్పటికి ఏడాదినుంచి పనిచేస్తున్న ఫ్రెంచి మిశ్రమ ప్రభుత్వం కార్మిక వేతనాల సమస్యపై అతితీవ్రమైనప్రతిష్టంభనను ఎదుర్కొంటున్నది ప్రభుత్వము అనుసరించ దలచిన కార్మికవేతన స్తంభన విధానం ఫలితంగా కార్మిక వర్గాలు తిరుగుబాటు లేవదీసినది. ఫ్రెంచి రిపబ్లిక్ అధ్యక్షుడు విన్సెంట్ అరియోల్ గ్రామసీమలలోవున్నతన నివాస స్థలంనుంచి మంత్రివర్గ సమావేశానికి అధ్యక్షత వహించడానికి నేడు పారిస్ కు వచ్చాడు.

మంత్రిమండలిలో కార్మికులకు ఉన్నత వేతనం అవసరమనే సభ్యులకు ద్రవ్యోల్బణ ఒత్తిడిని ప్రతిఘటించవలెననే సభ్యులకు మధ్య ఏర్పడిన అభిప్రాయభేదపరిష్కారంకోసం గతరాత్రి సభ్యులు చర్చలు జరిపారు. అధ్యక్షుడు ఆరియోల్ ఉభయ వర్గాల మధ్య రాజీ సాధించడానికి కృషి చేస్తాడనితెలుస్తున్నది ప్రధానికొయిల్లీ, ఆర్థికమంత్రి మారిస్ పెట్షీ వీరిద్దరూ వేతనాభివృద్ధిని ప్రతిఘటిస్తున్నారు ఫ్రాంక్ విలువ తగ్గింపబడినా ధరలను అదుపులో వుంచుచునని వీరివాదన.

రాత్రి విమానటపా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 27 వర్షఋతువు ప్రారంభంలో నిలిపివేయబడిన రాత్రి విమాన టపా పద్ధతిని అక్టోబరు 15-వ తేదీ నుంచి పునరుద్ధరిస్తారని ఇక్కడ తెలుస్తున్నది రెండు విమాన సర్వీస్ సంస్థలు భారతప్రభుత్వమంత్రులకు సమ్మతించినవి, కొన్ని నిర్దిష్టమైన షరతులు తీసుకోవటానికి సర్వసాధారణ ఆలోచించినట్టు తెలుస్తున్నది.

సమావేశ సమాప్తి

జాతీయ ఆర్థిక నిర్మాణ సంఘాన్నొకదాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని కార్యవర్గంవారు ప్రతిపాదించిన ముసాయిదా తీర్మానాన్ని ఆమోదించటంతో, కాశ్మీర్ జాతీయ మహాసభ సమావేశాన్ని యీ వేళ ముగింపుచేశారు.

సంస్థానంలో క్రమపద్ధతిని ఆర్థికనిర్మాణం పెంపొందేలాను యీ సంఘం వారు తగిన కార్యక్రమ ప్రణాళికను తయారు చేయాలని తీర్మానంలో సూచించారు. కీలకపరిశ్రమలను పెంపొందచేయాలనీ, ప్రస్తుతమున్న వాటిపైన ప్రభుత్వాధికారాన్ని అమలు జరపాలనీ కూడా ఆ తీర్మానంలో హెచ్చరించారు ప్రజాభాహుళ్యానికంతా అన్నవస్త్రాలకు లోటులేకుండా వుండేలాను పరిపూర్ణ ఆర్థిక కార్యక్రమం ప్రారంభంకావాలని హెచ్చరించారు.

కాశ్మీర్ కమిషన్ సభ్యుల తిరోగమనం

బొంబాయి, సెప్టెంబరు 27 కాశ్మీర్ కమిషన్ అధ్యక్షులు కార్లస్ గారు, రాబర్టుమెకాలే, మిమాండో కాంపర్, బి యస్ బిలియమ్సు అనే సభ్యులూ, 4 సహాయకులని ఈవేళ ఢిల్లీనుంచి బొంబాయిమీదుగా జనీవావెళ్లారు.

ఢిల్లీలో చక్కెర రేషనింగు?

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28: వచ్చేవారం నుంచి ఢిల్లీలో చక్కెర రేషనింగు అమలు పరుస్తారని తెలుస్తున్నది. ధర విపరీతంగా పెరగడమే దీనికి కారణం. ఇప్పుడు రేషను రు 2 లు అమ్ముతున్నది, చౌకధరల డిపోలలో సేరు 13 అణాలే.

గాంధీజయంతి ఉత్సవములు

రాష్ట్రపతి ప్రారంభోత్సవం

మదరాసు, సెప్టెంబరు 28: అక్టోబరు 2 వ తేదీ సాయి 6-0 గంటలకు మౌంట్ రోడ్‌లోని ప్రభుత్వ భవనములో కాంగ్రెస్, మహిళాసంఘము, గుజరాతీ మండలి మహాజనసభల యాజమాన్యమునజరుగు గాంధీ జయంత్యుత్సవమును రాష్ట్రపతి డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు ప్రారంభించెదరు, శ్రీ బి. రామస్వామిరెడియార్ అధ్యక్షతన సమావేశము.

చెన్నపురి ఆంధ్ర మహాసభలో దసరాఉత్సవములు.

చెన్నపురి ఆంధ్రమహాసభలో - దసరా పుష్పవనముల సందర్భమున 28 తేదీన శ్యామల, సరోజినలచే సంగీతము, 29 తేదీన సరోజ, విజయల భరతనాట్యము 30 తేదీన అసంపూర్ణ రామాయణము నాటకము ఏర్పాటుచేశారు

మునిసిపలు పబ్లిక్ హెల్తు ఉద్యోగుల సమావేశం.

మదరాసు, సెప్టెం 28' మదరాసు రాష్ట్ర పబ్లిక్ హెల్తు ఉద్యోగుల ద్వితీయ మహాసభ అక్టోబరు 1 2 తేదీలలో వెల్లూరులో మున్సిపలు కమ్యునిస్టులు కార్మికుల అధ్యక్షతన క్రింద జరుగుతుంది. మదరాసు ప్రభుత్వ మన్యనిషేధ మంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డి సమావేశమును ప్రారంభించెదరు.

పత్రికాచట్టంక్రింద అరెస్టు

విజయవాడ, సెప్టెంబరు 28 ఇచ్చట నుండి వెలువడే 'సంగ్రామవాణి' వారపత్రికకు లోగడ సంపాదకుడుగావున్న దిగవల్లి హేమగిరిరావును క్రయియ్ బ్రాంచి ఇన్‌స్పెక్టరు గతరాత్రి పత్రికాచట్టం క్రింద అరెస్టు చేశారు ఒక వర్గంవారు మరొక వర్గంవారికి హాని చేసేటందుకు ప్రోద్బలంగావుండే ఒక వ్యాసమును 1948 సెప్టెంబరులో ఆ పత్రికలో ప్రకటించినందుకు ఈ అరెస్టు జరిగింది. అరెస్టు అయిన ఆయన ఇప్పుడు స్థానిక కళాశాలలో హిందీ అధ్యాపకుడుగా ఉన్నారు. (స్వ. వి.)

కొణిదెన

ఈ నెల 21 వ తేదీ గ్రామములో పత్తెపల్లి సబ్ డివిజన్ పోస్టులు యిన్‌స్పెక్టరు, వై. వి ఆళ్వార్ నారాయణగారు బ్రాంచి పోస్టాఫీసు తెరచిరి.

టెండరు నోటీసు

హైవేసు డిపార్టుమెంటు

గుంటూరు, బాపట్ల, చిన్నగంజాం రోడ్డు (మైలు 0/7+574 నుంచి 6/3 వరకు) కు సిమెంటు కాంక్రీటు వేయుటకు గాను సీల్డు టెండరు డివిజనల్ యింజనీయరు గారి ఆఫీసులో (గుంటూరు) 25-10-49 తారీఖు సాయంకాలము 3-30 గంటలవరకు తీసికోబడును

టెండరుకు సంబంధించిన, షెడ్యూలు, ఫారములు రు 20-0-0 లు (తిరిగి యివ్వని పద్ధతిని) చెల్లించిన, ఆఫీసు పనిచేయుచున్న కాలములలో అనగా 11 గం మొదలు 5 గం వరకు దరఖాస్తులమీద యివ్వబడును

టెండరుతో, రు 6800-0-0 లకు డిపాజిట్టు కట్టి చెలానా జతపర్చవలెను

(సం) ఎ నరశింహారెడ్డి,
డివిజనల్ యింజనీరు, హైవేసు, గుంటూరు

అమ్మకము

రస్టన్ ఆయిల్ యింజన్, హారిజాంటల్ టైప్ 9XH (60/63 H P) మంచి స్థితిలో వున్నది సెల్ఫ్‌స్టార్టరుతో (సెకండ్ హాండ్) (2) పెట్టర్ ఆయిల్ యింజన్, వర్టికల్ టైప్, ఇంగ్లండులో రీకండిషన్‌చేయబడినది 5 H P లిస్టర్ ఆయిల్ యింజన్ 6 H P 4"×4" పుల్సోమీటర్ పంపుతో కలిసి వున్నది సరిగ్రాత్తది. (3) యన్మార్ ఆయిల్ యింజన్ 4, 6, 10 H P సీమప్యాకింగ్

రస్టన్ అండ్ హార్న్‌స్బీ కంపెనీ 8 M క్లాసు, 36/40 H P మంచి స్థితిలోవున్నది.

వివరములకు

జనరల్ మెషినరీ మార్టు,
21, ఎర్రబాలంచెట్టివీధి, మద్రాసు
Tel "Vital"

నోటీసు

మద్రాసు స్మాల్ కాజ్ కోర్టు
దావా నెం 3952 ఆఫ్ 1949

వాది జి వెంకటసుబ్బారావు
ప్రతివాది డి వి భద్రం, ప్రొప్రయిటర్ శ్రీనివాస ఫిలిమ్సు, గాంధీనగర్, విజయవాడ

ప్రతివాదికి తెలుపునదేమనగా నీవు వి మోహన్‌రావుపేర వ్రాసి యిచ్చిన ప్రామిసరీ నోటు వాదికి ఎండార్సుచేయబడి పదరు బాకీ రు 392-14-6 ఖర్చులతో రాబట్టుకొనుటకు నీపైన తెచ్చిన దావా 14-10-49 ఉ. 10-30 గంటలకు రెండవ జడ్జిగారి యెదుట విచారణకు వాయిదాపేయబడినది ఆరోజు నీవు హాజరు కానిచో నీ పరోక్షమున దావా తీర్మానింపబడును

(సం) కే ఆర్ గుప్త,
వాది తరపు అడ్వకేటు

కావలెను

నిడుబ్రోలు పంచాయతీ బోర్డు

ఒక ఖాయపుఖాళీలో అనుభవము గల శానిటరీ యిన్‌స్పెక్టరు రు 45-2-65 జీతముపై కావలెను ది 10-10-49 తేదీలోగా దరఖాస్తులు యీఆఫీసుకు జేరవలెను

వాసిరెడ్డి రామయ్య,
స్పెషల్ ఆఫీసరు, 20-9-49

టెండరు నోటీసు

నిడుబ్రోలు పంచాయతీ బోర్డు

ఈ దిగువ రోడ్డు పనులకు సీల్డు టెండర్లు ది. 5-10-49 సాయంత్రము 4 గంటలలోగా పంచాయతీ బోర్డు ఆఫీసులో తీసుకొనబడును. పదరు టెండర్లు ది. 5-10-49 సాయంత్రము 5 గంటలకు పరిష్కరింపబడును టెండరు ఫారములు ఆఫీసు పనిచేయుకాలమందు వలయువారు తీసుకొనవచ్చును

1 నిడాయకరోడ్డు మరమ్మతు
రు 1700-0-0 30-0-0 డిపాజిటు
2 [illegible] రోడ్డు మరమ్మతు
రు 3500-0-0 70-0-0 డిపాజిటు

వాసిరెడ్డి రామయ్య,
స్పెషల్ ఆఫీసరు

అన్నీ స్విస్ తయారు 4 ఏళ్లు గ్యారంటి

రౌండ్ క్రోం రు 14 8 సుపీరియర్ రు 15 8
సెకండ్‌తో రు 18/ గోల్డ్‌కేసు రు 20/
4 జ్యా క్రోం రు 22/-6 జ్యా క్రోం రు 24/
7 రు 26/ రోల్డుగోల్డు రు 30/-

రెక్టాంగులర్ కడ్డు లేదా టానూ ఆకారం
6 జ్యా క్రోం రు 30/- రోల్డుగోల్డు రు 34/
7 రు 34-- , , రు 38/
15 .. రు 50/- .. రు 65/

పోస్టేజి 12 అణాలు అధికం ఒకేసారి 3 వాచీలు కొంటే ఒక రిస్టువాచి ఉచితం

Jewellery Watch Co
Post Bag No 6716, Calcutta 7

షోబుల్లాఖాన్ హత్యకేసు

విచారణ సంఘాధికారంపై వాదోపవాదాలు

ఏ నిర్ణయంలేకుండా దసరా సెలవులదాకా కేసువాయిదా

సికింద్రాబాదు, సెప్టెంబరు 28

షోబుల్లా హత్య కేసులో కాశింరజ్వీని, తదితరులను విచారిస్తూన్న ప్రత్యేక న్యాయస్థానం మళ్ళీ ఈ వేళ సమావేశమయింది అయితే ప్రత్యేక న్యాయస్థానికి ఈ కేసు విచారించే అధికారం లేదన్న వాదం విషయంలో ఏ నిర్ణయానికీ రాకుండా కేసు మళ్ళీ దసరా సెలవుల అనంతరంవరకు వాయిదా వేశారు ఈ కేసు విచారించడానికి మిలిటరీ గవర్నరు దగ్గిరనించి ఒక ప్రత్యేక శాసనం ఉండాలనీ, అదిలేనిదే ప్రత్యేక న్యాయస్థానానికి ఈకేసు విచారించే అధికారంలేదనీ ముద్దాయిల తరఫున వాదన జరిగింది ఈ విషయంలో రెండుగంటల దాకా చర్చజరిగినతరవాత హైదరాబాదు అడ్వకేటు జనరలు శ్రీ ఖంజే కోరికమీద కేసు దసరా సెలవుల అనంతరంవరకు వాయిదా వెయ్యడం జరిగింది

ఈ వేళ ఉదయం ప్రత్యేక న్యాయస్థానం సమావేశం కాగానే కాశింరజ్వీ తరఫున న్యాయవాది ముస్తఫాహుసేన్ ప్రత్యేక న్యాయస్థానానికి కేసు విచారించే అధికారంలేదనే విషయం ఈవిధంగా వాదించారు

"ప్రత్యేక న్యాయస్థానానికి సంబంధించిన 3 సెక్షనులోని 86 వ నియమం తరవాత చేయబడిన మరి ఒక నియమం వల్ల రద్దయిపోయింది. దీనిని ఒట్టి ప్రత్యేకన్యాయస్థానానికి సంబంధించిన అధికారం అంతా తీసివేయబడింది ఆదీగాక ఏ నియమం ప్రకారమైనా శాసనాలు మొదలైనవి జారీచేస్తే అవి గెజెట్‌లో ప్రకటించాలి అప్పుడు గాని వాటికి శాసన గౌరవం రాదు పైకారణాలచేత ఈ ప్రత్యేక న్యాయస్థానానికి ఈ కేసు విచారించడానికి ఎంతమాత్రము అధికారం లేదు"

దీనిమీద హైద్రాబాదు ప్రభుత్వం తరఫున న్యాయవాది వి యల్ యతిరాజ్ పైవాదన ప్రతిఘటిస్తూ ఈవిధంగా అన్నారు.

"ఈ కేసు విచారించడానికి మిలిటరీ గవర్నరు దగ్గరనుండి ప్రత్యేకశాసనం అవసరం లేదు ఒకసారి నియమానుసారంగా ప్రత్యేక న్యాయస్థానాన్ని ఏర్పాటు చేసిన తరవాత దానికి క్రిమినలు ప్రొసీజరు కోడ్డు అధికారం సంక్రమిస్తుంది దానికి అధికారాలేమైన లోపించినట్లు కనిపిస్తే ప్రత్యేక శాసనం వల్ల అలాట్లు అన్నీ భర్తీ అయిపోతాయి అదేగాక ప్రత్యేక న్యాయస్థానానికి హైదరాబాదు అంతటి మీద అధికారం ఉన్నది అందుచేత క్రిమినలు ప్రొసీజరు కోడ్డు కిందపనిచేసే కేసు లన్నీ ఈ ప్రత్యేక న్యాయస్థానం విచారించవచ్చును దీనికి మిలిటరీగవర్నరు దగ్గరనించి ప్రత్యేకశాసనం అక్కరలేదు"

యతిరాజ్ ఇంకా ఈ విధంగా వాదించారు "ప్రత్యేక శాసనంవల్ల ప్రత్యేక న్యాయస్థానానికి కొన్ని ప్రత్యేకాధికారాలు సంక్రమించాయి ఈఅధికారాలే గాక దీనికి సామాన్యంగా కోర్టు-పు ఉంటే అధికారాలు కూడా ఉంటాయి ముద్దాయి తరఫు న్యాయవాది వాదం అంగీకరిస్తే మిలిటరీ గవర్నరు ఆజ్ఞ లేనిదే ఏ సామాన్యమైన కోర్టుకేసులు విచారించడానికి వీలుండదు,"

ఈ వాదం నిన్న తరవాత పింటో యతిరాజును "కాగితాల దాఖలాతో మీరు పరి ఆజ్ఞ ప్రకారం 1949 జూలై 27 తేదీన ఈకేసు కోర్టులో దాఖలు చేశారు చెప్పగలరా?" అని అడిగారు ఆ పైన అడ్వకేటు జనరల్ తన విషయం చెప్పడానికి కొంత వ్యవధి కావాలని అడిగారు దానిపైన కేసు దసరా సెలవుల అనంతరం వరకు వాయిదా వేశారు,

ఆ తరవాత బీదీనగర్ కేసు ముద్దాయిలను కోర్టువారి ఎదటి హాజరు పెట్టారు ఆ పైన ప్రత్యేక న్యాయస్థానాధ్యక్షులు ఇలాగ అన్నారు "నేను జైలు నియమాలు చూశాను ముద్దాయిలకు బంధువుల ధర్శనము, మెందలైన సౌకర్యాలు కలిగించడం న్యాయమే ఇంతే గాక వారికి ఆహారము, వస్త్రాలు మొదలైనవి కూడా ఇవ్వాలి ఈ సౌకర్యాలుంటే వారిని సైనికుల పర్యవేక్షణలో ఉంచవచ్చును అంతే గాని వారికీసౌకర్యాలు లేకుండా చెయ్యకూడదు"

ఇలాగ అని ప్రత్యేక న్యాయస్థానాధ్యక్షులు ముద్దాయిలను హైద్రాబాదు సెంట్రల్ జైలు అధికారుల అధీనంలో ఉంచడానికి అనుమతించ

కమ్యూనిస్టుపార్టీ నిషేధం

ప్రజాసహకారమునకు ప్రభుత్వ విజ్ఞప్తి

చెన్నపట్నం, సెప్టెంబరు 27 "కమ్యూనిస్టుపార్టీని నిషేధించుటతో ఇప్పుడు ప్రజలు ప్రభుత్వముతో సంపూర్ణముగా సహకరించవచ్చును" అని మద్రాసు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామనిమీనన్‌గారు నేడు పత్రికా ప్రతినిధులతో తెలిపిరి

ప్రభుత్వ కార్యదర్శి ప్రశ్నల కిచ్చిన సమాధానాలు తెలిపిరి

"కమ్యూనిస్టుపార్టీ అశాంతియని నిషేధింపబడినందున కమ్యూనిస్టుపార్టీ సభ్యులెవ్వరుగాని అరెస్టుగావచ్చును అట్టివి ప్రమాదముగాలేని మనుష్యులను అరెస్టు చేయరు కమ్యూనిస్టుపార్టీ సభ్యులు ప్రభుత్వమునకు, పత్రికలకు తాము ఆ సంఘమునుండి రాజీనామా నిచ్చితిమని తెలుపవచ్చు ప్రభుత్వముపార్టీని నిషేధింపలేదని కొందరు ప్రజలు ప్రభుత్వముతో కమ్యూనిస్టుల పట్టుకొనుటలో సహాయము చేయక తటస్థముగా ఉన్నారు

ఇప్పుడు వారు పూర్తిగా సహాయపడవచ్చును ఇప్పుడు 700 మంది కమ్యూనిస్టులు జైళ్ళలో ఉన్నారు కమ్యూనిస్టు పార్టీ నిషేధముతో కమ్యూనిస్టుల పట్టి ఇచ్చుటలో ప్రభుత్వమునకు ప్రజలు సహకారముచేయవలెను నిషేధమువల్ల ఆంధ్రదేశమునందును, ఇతరత్రా నూతాంతి భద్రతలు స్థాపించుటకు పరిస్థితులు అనుకూలము కాగలవు రహస్యమార్గ ప్రవర్తకులైన వారిని గూడా ప్రజలు పట్టి ఇవ్వవలెను కమ్యూనిస్టులలో చీలికలు ఉన్నవన్న వార్త నమ్మదగినదికాదు

కమ్యూనిస్టుల అరెస్టులు

చెన్నపట్నం, సెప్టెంబరు 28 రాష్ట్రంలో కమ్యూనిస్టుల అరెస్టునుగూర్చి ప్రభుత్వముకేమియూ వార్తలు రాలేదనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలిపిరి చిన్నీబీచి ఇంజనీరింగ్ వర్కర్సు యూనియన్‌పై నిషేధం తొలగింపబడెను

నెల్లూరులో సోదాలు, కమ్యూనిస్టు నిర్బంధాలు

నెల్లూరు, సెప్టెంబరు 28 నిన్న ఇక్కడ 14మంది కమ్యూనిస్టులను నిర్బంధించారు ఈ వేళ ఉదయం మరి ఇద్దరు కమ్యూనిస్టులను కూడా నిర్బంధించారు అనేకుల ఇళ్ళలో సోదాలు జరిపారు కొన్ని చోట్ల నిషిద్ధ కరపత్రాలు మొదలైన కమ్యూనిస్టు వాఙ్మయం దొరికింది కాంగ్రెసు మ్యునిసిపల్ కౌన్సిలరు ముద్దరాజు గోపాలరావుగారిఇంట్లో దోషారోపణ చేయ్యడానికి తగిన ఆధారాలు ఏమీ దొరకలేదు ముద్దరాజు గోపాలరావుగారి నిర్బంధం చాలా ఆశ్చర్యంగా ఉన్నది నిర్బంధితుల నందరినీ నెల్లూరు సబ్ మేజస్ట్రేటు ఎదట పెట్టారు, కోర్టులో నిర్బంధితుల తరఫున వేగూరి సుబ్బారావుగారు హాజరైనారు సుబ్బారావుగారు ముఖ్యమైన పదవులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను, న్యాయవాదులను నిర్బంధించడం జరిగినదనీ, కమ్యూనిస్టు పార్టీ క్రమవిరుద్ధమైనదని నిన్నటే ప్రకటించడం జరిగిందనీ ముద్దాయిలకు ఏమీ అవకాశం ఇవ్వలేదనీ వాదించారు

కోయంబత్తూరులో పోలీసులదాడి

కోయంబత్తూరు, సెప్టెంబరు 27 ఈ వేళ పోలీసులు కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో నడుస్తున్న నాలుగు కార్మికసంఘాల ఆఫీసులలో ప్రవేశించి సోదాలుజరిపారు తరవాత ఆ ఆఫీసులకు తాళాలు వేశారు ఈ సోదాలలో పార్టీకిసంబంధించిన వాఙ్మయం కొంతదొరికిందని తెలుస్తున్నది ఈ నాలుగు సంస్థలలో మొదటిది కోయంబత్తూరు మిల్లు కార్మికులసంఘం రెండవది సౌత్ ఇండియన్ రైల్వే యూనియన్ కోయంబత్తూరు శాఖ మూడవది కోయంబత్తూరులోని బ్రూక్ బాండ్ కార్మికుల సంఘం నాలుగవది, మదుక్కరైలోని సిమెంటెపాక్టరీ కార్మికులసంఘం. ఇంతవరకు ఎవ్వరినీ నిర్బంధించడం జరగలేదు

తిరుచునాపల్లి

తిరుచునాపల్లి, సెప్టెంబరు 27 తిరుచునాపల్లిలో ఉత్తర దక్షిణ భాగాలలో ఇనస్పెక్టర్లుగా వున్న కె త్యాగరాజన్ గారు, కృష్ణస్వామి అయ్యంగారు కలిసి నిన్న రాత్రి అనేకచోట్ల దాడులు జరిపి, కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో నడుస్తున్న నాలుగు కార్మిక సంస్థల కార్యాలయములకు తాళాలు వేశారు ఈ సంస్థలలో కొన్ని గోల్డెన్‌రాక్‌లోకూడావున్నాయి. వీటిలో మొదటిది గోల్డెన్‌రాక్‌లోని సౌత్ ఇండియన్ లేబర్ యూనియన్ రెండవది తిరుచునాపల్లిలో వున్న కీనిళాళు గూడబది త్రిరంగం మ్యునిసిపల్ వర్కర్స్ యూనియన్ ఆఫీసు, నాలుగవది సిగరెట్ వర్కర్స్ యూనియన్ ఆఫీసు అయితే ఇప్పటివరకు ఎవరినీ అరెస్టుచెయ్యడం జరగలేదు నిన్న రాత్రి మద్రాసు ప్రభుత్వము రాష్ట్రంలోని కమ్యూనిస్టుపార్టీలు, కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన నడుస్తున్న ఇతర సంఘాలు అక్రమసంస్థలని ప్రకటించడంతర్వాత పోలీసుల దాడులు జరిగినట్లు తెలుస్తున్నది

క్విలనులో ఊరేగింపుల నిషేధం

క్విలన్, సెప్టెంబరు 27 ఈ వేళ మొదలుకొని పదరోజులదాకా క్విలనులో ఎక్కడగూడా ఊరేగింపులుగాని, సమావేశాలుగాని జరపరాదని నిషేధించారు

ఈ వేళ క్విలనులో స్కూళ్ళలో చదువుకొంటున్న విద్యార్థులు పమ్మె చేస్తూన్న రవాణా కార్మికులపై సానుభూతి ప్రదర్శనార్థం తమ తమ క్లాసులు విడిచిపెట్టి వచ్చేశారు ఆ పైన కార్మికులను సమర్థిస్తూ నినాదాలుచేశారు కార్మికుల రవాణా కార్యాలయందగ్గర నిలబడి పికెటింగు జరుపుతున్నారు ఈ వేళ ఈ పికెటింగు చేసేవారిని శాంతముందిని నిర్బంధించారు నిన్నరాత్రిలోంచీ రిజర్వుపోలీసులు తుపాకులతో క్విలను వీధులన్నీ గస్తీతిరుగుతున్నారు క్విలనులో శాంతి భద్రతలకు భంగంకలగకుండా ఉండాలని పిలిచిలాగగస్తీతిరుగుతున్నట్టు తెలుస్తున్నది

మద్రాసు చర్యపై భారత కమ్యూనిస్టు పార్టీ విమర్శ

బొంబాయి, సెప్టెంబరు 28 మద్రాసు ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీని నిషేధిస్తూ చేసిన ప్రకటన తీవ్రంగా విమర్శిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యాలయం నేడొక ప్రకటన చేసింది

దేశంలో కార్మికోద్యమం తీవ్రంగా వ్యాపిస్తున్నదన్న భయంవల్లనే మద్రాసు ప్రభుత్వం ఈ విధంగా ప్రవర్తించిన దని నిందిస్తూ భారతకమ్యూనిస్టు పార్టీ ఇల్లాగ ప్రకటించింది "మద్రాసు ప్రభుత్వం నిషేధాజ్ఞ కార్మికులు తమ జీవనభృతి కోసం చేసే పోరాటం అణచివేయడానికే ప్రధానంగా ఉద్దేశింపబడినది తెలంగాణాలోను, ఆంధ్రదేశంలోను, తమిళనాడులోను, మలబారులోను కమ్యూనిస్టులు గృహదహనాలు మొదలైన హింసాకృత్యాలు విరివిగా చేస్తున్నారనీ, అందుచేతనే ఈ నిషేధం విధించబడినదనీ మద్రాసు ప్రభుత్వం ప్రకటించింది, కాని ఈమాట నిజంకాదు అందుచేత దేశంలోని ప్రజాస్వామ్య సంస్థలన్నీ ఈ నిషేధంపై తమకు కలిగిన అయిష్టం వెల్లడించాలనీ, కమ్యూనిస్టు పార్టీపై నిషేధం తొలగించివేసేటట్టు చెయ్యాలనీ భారత కమ్యూనిస్టుపార్టీ కోరుతున్నది. ఇంతేకాక కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో నడుచే సంస్థలన్నిటిమీద ఉండే ఆంక్షలుకూడా ప్రభుత్వం తీసివేసేటట్టు చెయ్యాలని భారత కమ్యూనిస్టుపార్టీ అర్థిస్తున్నది"

భా ప్ర. రాష్ట్రసమితి ఆంధ్రశాఖ ప్రచారం

విజయవాడ, సెప్టెంబరు 24 గంజాం, కోరాపుట్టి, విశాఖపట్టణం జిల్లాలలోను, బస్తరు, చాందా ఆంధ్ర ప్రాంతములందును భాషాప్రయుక్త రాష్ట్రసమితి ఆంధ్రశాఖ పక్షమున ప్రచార, ప్రబోధములు గావించుటకు జిల్లా సమితులను ఏర్పాటుచేయుటకు ప్రహరాజు సన్యాసి రాజుగారినీ, రాయలసీమ జిల్లాలలోను, చిత్తూరు, నెల్లూరు, మదరాసు, చంగల్పట్టు జిల్లాలయందును ప్రచారప్రబోధములు గావించి ఆయాజిల్లా భాషారాష్ట్ర సమితుల నేర్పాటు చేయుటకు కోవూరు వీరభద్రరావుగారిని గౌరవ అర్గనైజింగు ఆఫీసర్లుగా నియమించినట్లున్నూ, ఆయా జిల్లాలలోని ఆంధ్ర ప్రజలు వారికి సకలవిధములతోడ్పడి ముందు కార్యక్రమమునకు సహాయపడవలెనని సమితి ఆంధ్రశాఖ కార్యదర్శి పొనుగుపాటి వెంకటనాగభూషణంగారు వ్రాసిరి

వరంగల్లు పరిపాలన అధికారి విజ్ఞప్తి

మానుకోట, సెప్టెంబరు 25 ఈ తాలూకా అబ్బయ్యపాలెం గ్రామంలో నేటి సాయంకాలం జరిగిన బహిరంగ సభలో, అధ్యక్షత వహించిన వరంగలు సివిల్ పరిపాలనాధికారి ప్రసంగిస్తూ, ప్రజలు కమ్యూనిస్టులను తోడ్పడవద్దనీ, ఆహారం మొదలైనవి సప్లయి చెయ్యవద్దనీ ఉద్బోధించారు ఈ సభకు ఖమ్మంపెట్టు డెప్యూటీ సివిల్ పరిపాలనాధికారి, మానుకోట డి వై ఎస్ పి డా॥ వి గోపాలరావు, ఎ రుద్రదేవ్ మొదలైనప్రముఖులనేకమంది హాజరయ్యారు

అధ్యక్షులు తమ ప్రసంగమును కొనసాగిస్తూ, కోయలు లంబాడీలు మొదలైనవారు కమ్యూనిస్టులవలలో పడవద్దని హెచ్చరించారు రుద్రదేవ్ ప్రసంగిస్తూ, ప్రజలు ప్రభుత్వంతో అన్ని విధాల సహకరించవలెనని అన్నారు గోపాలరావుగారు వక్కాణించిన అనంతరం సభ ముగిసింది

చైనా ప్రజారాజ్యపు నూతన రాజధాని

హాంకాంగు, సెప్టెంబరు 27 చైనా ప్రాచీనకాల రాజధాని అయిన పీకింగు చైనా "ప్రజారాజ్యానికి" రాజధానిగా నిర్ణయించబడినదని కమ్యూనిస్టులు రేడియో ద్వారా గతరాత్రి ప్రకటించారు

రాజధానిని పీకింగుఅనడానికిబదులు పెకింగు అనే పాతపేరున వ్యవహరించడం అవుతుందని గూడా రేడియో వెల్లడించింది పెకింగ్‌లో జరగనున్న కమ్యూనిస్టు రాజకీయ సంప్రతింపుల సంఘ సమావేశంలో నూతన జాతీయ కీతనాన్ని, తాత్కాలిక జాతీయగీతాన్ని ప్రజారాజ్య నిర్మాణానికి సంబంధించిన ప్రధానశాసనములను కూడా నిర్ణయించింది

కార్మికులయు రైతులయు మార్గదర్శకత్వాన ప్రజాస్వామ్య నియంతృత్వం సాగించడమే తమ లక్ష్యమని రేడియో ప్రకటించింది కొత్త జెండా ఈవిధంగా ఉండాలని నిర్ణయించబడింది జెండా ఎర్రగా ఉండాలి, జెండాకు ఎడంవైపున ఎనువగా 5 కోణాలుగల బంగారు నక్షత్రం ఒకటి ముద్రించబడుతుంది, ఇంకా 4 చిన్నచిన్న నక్షత్రాలు వలయాకారంగా దానిని చుట్టి ఉంటవి

"మార్చ్ ఆఫ్ ది వాలంటీర్స్" అన్న గీతం తాత్కాలిక జాతీయగీతంగా ఎంచుకోబడింది

పాకిస్తాన్‌లో భూకంపాలు

కరాచీ, సెప్టెంబరు 28 రష్యాలో ప్రయోగార్థంచేస్తున్న అటంబాంబు పేలుళ్ళవలనే పశ్చిమ పాకిస్తాన్‌లో భూకంపాలుసంపటికంటె తరుచు కానవచ్చునని విషయజ్ఞులు భయపడుతున్నారు 1949 జూలైనుంచి పశ్చిమ పాకిస్తాన్‌లో భూకంపాలు తరుచుగా వస్తున్నవి రష్యాలో జరుగుతున్న అటంబాంబు పేలుళ్ళకు ఈ భూకంపాలకు సంబంధం కాకతాళీయమేనా లేక వాస్తవంగా ఏమైన కార్యకారణ సంబంధం ఉన్నదా అన్నది విచారణీయం మొన్న సెప్టెంబరు 14 వ తేదీ అర్ధరాత్రి సింధురాష్ట్రంలో దాదూ వద్ద తీవ్రమైన భూకంపం వచ్చిందట

బర్లీ బొగ్గుగని కార్మికులసమ్మె

సికింద్రాబాద్, సెప్టెంబరు 28 కొత్తగూడెం బొగ్గుగనులలో బర్లీగని కార్మికులు నిన్నటిమంచి సమ్మెజేస్తున్నారు

కడచిన ఆరువేలమంచి, రాకలేని జీతాల లేదా మొత్తం చెల్లించక పోవుటే సమ్మెకు కారణమట బర్లీ బొగ్గుగని సరూస్తాలు, అదనంగా పనిచేసినకూలీకి అలవన్సు యివ్వాలనే, కూలీ జాబితాలను తయారుచేయడానికి యిష్టపడటం లేదనికూడా తెలుస్తున్నది

చరఖామండలి ప్రారంభోత్సవం

చెన్నపట్నం, సెప్టెంబరు 25 ఆచార్య పద్మపీఠిలోని 34 వ సెంబరు ఇంట్లోనిన్న చరఖామండలి ప్రారంభోత్సవము జరిగెను గాంధీజీ 80 వ జయంతిని పురస్కరించుకొని ఈసందర్భంలో మొదట ఒక గంటసేపు సూత్రయజ్ఞం జరిగెను, ఆచంట లక్ష్మీపతి సింహంగారు చరఖాప్రచారమునకు మండలుల అవశ్యకత వివరించి పెరంబూరులో ఒక మండలి ప్రారంభమైనదని తెలిపి, ఈమండలిని ప్రారంభించవలసినదిగా రాష్ట్రఫిర్కా అభివృద్ధి శాఖాధికారి జి వెంకటాచలపతిగారిని కోరిరి వెంకటాచలపతిగారు ఉపన్యసించుచు, గాంధీజీ బోధలు గ్రామస్థులకు చాలా లాభకరములని నగరాలలో నివసించేవారు అధికారోత్పత్తి చేయలేకపోయినా చరఖాద్వారా అధికవస్త్రోత్పత్తి చేయగలరని ఇందుకు మండలులు పనికివస్తవనిరి చెంగల్పట్టు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రామకృష్ణయ్యర్ గారు ఈమండలులు చరఖా సంఘంలో భాగమేననీ ఇవి రామరాజ్యమునకు పునాదులు కాగలవనిరి ఇస్సా వెంకటరామయ్యగారు పి పద్మనాభాచార్యులు గార్లు మాట్లాడిన పిమ్మట మండలి కార్యదర్శి కృష్ణమూర్తిగారి వందన సమర్పణతో సభముగిసెను

ఉద్యోగ వార్తలు

చెన్నపట్నం, సెప్టెంబరు 26 డబ్లు హెచ్, టక్నుగారు అక్టోబరు 1వ తేదీనుంచి రిటైరగుటకు మంచు సెలవు ఇవ్వబడిరి వారిస్థానే హైవేస్ చీఫ్ ఇంజనీరుగారు అడిషనల్ ఇంజనీరు తిరుమలై అయ్యంగార్ నియమింపబడిరి అడిషనల్ ఇంజనీరుగా కోయంబత్తూరు సర్కిల్ నుండి జె ఎస్ వెంకట్రామ అయ్యంగారు నియమింపబడిరి తిరుమల అయ్యంగార్ తుంగభద్ర పనిగూడా చూసెదరు ఎ ఆర్ వెంకటాచారిగారు కానిటరీ ఇంజనీరింగు బ్రాంచి పని చూసెదరు ఇంజనీర్ల పనిళాళులు పునః విభజింపబడెను

వీరవాసరంఫిర్కా ఎన్నిక

భీమవరం, సెప్టెంబరు 22 పశ్చిమగోదావరి జిల్లాబోర్డుకు ఈ తాలూకా వీరవాసరం ఫిర్కానుండి కాంగ్రెస్ అభ్యర్థి కలిదాడి విజయనరసింహరాజుగారి ఎన్నికను ఆక్షేపిస్తూ, పదరు ఎన్నికను రద్దుపరచి, క్రొత్తఎన్నికను జరపడానికి ఉత్తర్వు ఇవ్వవలెనంటూ ఆ ఫిర్కాలోనే స్వతంత్ర అభ్యర్థిగానిలబడి ఓడిపోయిన గన్నమనీడి లక్ష్మయ్యగారు జిల్లా ఎలక్షన్ ఆఫీసరయిన జిల్లాజడ్జిగారిదగ్గర ఒకపిటిషను దాఖలుచేశారు పోలింగు ఆఫీసరుకు యిచ్చిన ఓటర్లజాబితాలో కొన్నిపేజీలు లేనిచూలంగా ఓటర్లను ఓటుచేయ నివ్వలేదనియు, జాబితాలు పెట్టికుచుట్టబడిన కాగితములు సీల్లు విప్పవలసినయెడల అభ్యర్థులనుకాని-వారి ఏజంట్లనుకాని పిలవకుండానే బాలెటుపేపర్లు లెక్కపెట్టిరనియు అందువల్ల ఒకపెట్టెలోనుంచి మరియొకపెట్టెలోనికి పేపర్లు మార్చినట్లు తిమనమ్మకమని వారా పిటిషనులో తెలుపుకొనిరి (స్వ వి)

దివాకర్ ప్రసంగం

(1-వ పేజీ తరువాయి)

ఆర్, ఆర్ దివాకర్ దానికి సమాధానమిస్తూ ధాగ్ యిచ్చిన సమాచారం సమంచితంగా లేదనీ పండిత నెహ్రూ, వల్లభాయిపటేలు హైదరాబాదు సమస్య అతి జాగ్రత్తగా నడిపిస్తున్నారనీ, అంతటి సమస్యతోనే మరోస్వరూ నిర్వహించలేరనీ అన్నారు ఐక్యరాజ్యసమితికూడా ఈవిషయంలో ఏమీ చెయ్యలేదనీ, ఎప్పటికైనా, హైదరాబాదు ప్రజలే హైదరాబాదు భవిష్యత్తు నిర్ణయించగలరనీ అన్నారు

తరవాత ఆర్. ఆర్ దివాకర్ భారత ప్రభుత్వం జాగీర్లను తీసివెయ్యడంవల్ల సామాన్యప్రజలకు చాలా సహాయం చేసిందనీ, ఈవిషయంలో తొందరపడకూడదనీ అన్నారు

తరవాత ఆయన ఫిల్మ్ పరిశ్రమను గురించికూడా ఉపన్యసించారు

మదరాసు మార్కెట్టు

మదరాసు, సెప్టెంబరు 28
(ముగింపుధర - సాయం 6-30 కలకు)

బంగారు - వెండి

పవరన్ చిల్లరధర (అమ్మకపు పన్నుతో సహా)	76-10-0
పెట్లా బంగారు	118 2-0
మూడు బంగారు	114 14-0
వెండి 100 తులాలు	169-0-0
వెండి ఒక తులం	1-11-0

వేరుశెనగగింజలు

(5గ్రాములు (ఒకటికి) మెషిన్ సరకు ఒజారు ధర)

వేరుశెనగనూనె బజారు ధర (ఏంబేజి)		
8 టు 5%	350-0-0	నామినల్
టెంకాయనూనె (37 పౌన్లు కల డబ్బా) ఒకటికి	33-4-6	34-12-9

న్యూయార్కు దూడ

న్యూయార్కు, సెప్టెంబరు 27

అక్టోబరు	29 80	29 80	డిశంబరు 29 62/29 63
మార్చి	29 63/29 64	మే	29 55/29 55
జూలై	29 13 బిడ్	29 0[illegible]	ఆస్కడ్
అక్టోబరు	27 25 / 27 25	డిశంబరు	27 15 బిడ్ 27 17 ఆస్కడ్
మార్చి	27 08 బిడ్ 27 10 ఆస్కడ్		

స్పిన్నింగ్ హాజరు	80	70
డిశంబరు (గరిష్టధర)	29	74
(కనిష్టధర)	29	62

స్టెర్లింగ్ ప్రాంతంలో నూనె సప్లయి

ఆస్ట్రేలియాలో మెల్‌బోర్నకు దగ్గర ఆల్‌బోవా వద్ద స్టాండర్డు వాక్యూం ఆయిల్ కంపెనీవారి ఉపసంస్థ యొకటి తమరి ఫైనరీలో నూనె తయారుచేసే పని ప్రారంభించింది ఇందుమూలంగా స్టెర్లింగ్ ప్రాంతంలో తయారయే నూనె సప్లయి ఎక్కువ అవుతుందనీ చెపుతున్నారు ప్రస్తుతానికి ఈ క్రొత్త పరిశ్రమాగారంలో సంవత్సరానికి 4,00,000 లీటరుల కొన్నిరకాల ముడినూనెలనుండి పరిశ్రమలకు పనికి వచ్చే ఉత్తమరకపు లూబ్రికేటింగ్ నూనె దాదాపు 50 లక్షల గాలన్లవరకూ తయారవుతుంది దీనికితోడు ఇక్కడ పాలీనా 1,39,000 లీటరుల డీజిల్ నూనె, 1,13,000 లీటరుల అస్ఫాల్టు, కొద్దిమొత్తం పెట్రోలు తయారవుతుంది ముడిపరుకు ఆరంభంలో వెనెజుయెలానుంచీ, పిమ్మట పశ్చిమ న్యూగినీలోని క్లాయినా ఫీల్డునుంచీ తీసికొనబడుతుంది ఈ ప్రదేశాలలో స్టాండర్డు వాక్యూం వారికి సంబంధించిన ఒక కంపెనీ పెద్ద ఎత్తున ఉత్పత్తి నారంభించగా, గత డిసెంబరునెలలో ఇవి దూరప్రాచ్యంలో పెట్రోలు తయారు చేసే ప్రాంతాల జాబితాలో కెక్కినవి.

"పద్మరాగమాలిక"

నిజముగ ఆదిలక్ష్మీవ్యాక్యములనొప్ప సర్వజన వశీకర మొనర్చి యీ ప్రబోధములనోలాడించు దేవమూలిక సంజీవహేమాలి ఈ మూలిక గల తాయీదు కు పెంపనే తెప్పించి ధరించి చూడుము వెల రూ 2 00 అ త్రీ పరమేశ్వరాశ్రమం కృష్ణాపురపుపేట

ప్రకటన

కొత్త సీజనుకు నూతన ధారివాల్ వస్త్రములు

బాగా మన్నుబయ్యే వారందరు ప్రతిచోట యీ యేడు ధారివాల్ వస్త్రములను గోరండర్ ఎంగుల్లనగా అందమైన క్రొత్త ధారివాల్ డిజైనులు, నేతలు, జెనకటివాటికన్న యిప్పుడు శ్రేష్ఠతరముగా నున్నవి అందరి అభిరుచులకు తగినట్లు అందరికి అందుబాటులోనుండునట్లు తయారుచేయబడినవి ప్రతిశుద్ధ పూర్తివైడల్పుకలిగి, అంతా వున్నితో తయారైనట్లు హామీకలది క్రొత్త రకాలలో ముందుగా ఎన్ను కొనుటకు త్వరగా రండి ఇవి ఎల్లవోట్ల పెద్ద బట్టల వర్తకులద్ద లభిస్తాయి

క్రొత్త వర్తకులు వారికి చేరువలోవున్న చోట వర్తకుల పేరు విలాసం నిమిత్తం మిల్లులకు వ్రాయవచ్చును

తయారుచేసినది
ది న్యూ ఎగ్జాట్ వులెన్ మిల్స్, ధారివాల్, ఈస్టు పంజాబ్, ఇండియా

వ్యవసాయదారులకు, పారిశ్రామికులకు మంచితరుణము

ఇదిగో స్లేవియా



శ్రేష్ఠమైన జెకోస్లావేకియా
క్రూడ్ ఆయిల్ యింజిన్

- మీకు అందుబాటులో నున్నది.
- కోల్డ్ స్టార్టు
- నాలుగు స్ట్రోకులు
- సింగిల్ సిలిండర్
- డబుల్ ఫ్లయ్ వీల్సు
- పనిచేయించుట సులభం
- దృఢమైన నిర్మాణము
- ఖర్చు తక్కువ

Correspondence Strictly in English
Phone: 25340 AGENTS Crams CONVERTOR'
MODERN ENGINEERING CO.
107, Apollo Street, Fort, BOMBAY
MADRAS BRANCH 121/B ARMENIAN STREET,



మెట్ ఆర్డ్సు
టైగర్ టాయ్ పిస్టల్

ఒక్కొక్కటి పోసెజితో పాటు ఖరీదు రు 2-0
పవిత్రమైన క్యాటలాగుకు దరఖాస్తుకు వ్రాయండి

వ్యాపారస్థులకు ఖిలౌనా జగత్, 171 గిర్గాం రోడ్డు బొంబాయి 4

* ఆకాశంగము నొందకుండ మీ ఆర్డర్లు వెంటనే పంపండి

పాండియన్ ఇన్‌స్యూరెన్సుకంపెనీ, లిమిటెడ్
(ఇండియాలో స్థాపితము 1933)
హెడ్ ఆఫీసు మధుర
ఉన్నత సేవచేయుచున్నది
అగ్ని, నౌకా, మోటారు, ప్రమాదములు
మెదలగు భీమాలను నిర్వహించును
మొత్తము ఆస్తులు ... రూ. 70,00,000
బ్రాంచీలు — బొంబాయి — అహమదాబాదు — కలకత్తా — బాగలూరు
చీఫ్ ఏజంట్లు: ఏ. అండ్ ఎఫ్. హార్వీ లిమిటెడ్, మధుర.
కె. యం. ఎస్. లక్ష్మణ అయ్యరు అండ్ సన్సు, లిమిటెడ్.
మధుర, తిండివనం, మద్రాసు, నగరి, బెజవాడ, కాకినాడ, విజయనగరము.

బ్రిటన్లో పారిశ్రామిక లాభాల మీద పన్ను హెచ్చింపు

పార్లమెంటులో క్రిప్సు ప్రకటన

లండను, సెప్టెంబరు 27 నేడు బ్రిటన్ కోశాధ్యక్షుడు సర్ స్టాఫర్డ్ క్రిప్సు పార్లమెంటు సమావేశంలో స్టెర్లింగు విలువ తగ్గింపును సమర్థిస్తూ, పారిశ్రామిక లాభాల మీద పన్ను నూటికి 25 వంతులనుంచి 30 వంతులకు హెచ్చిస్తున్నామని ప్రకటించారు ఈ హెచ్చింపు నేటినుంచే అమలగుతుంది

క్రిప్సు ఈ ప్రకటన చేయడంలో బ్రేడు యూనియను ప్రభావం ద్యోతకమవుతున్నదని పరిశీలకులన్నారు పార్లమెంటు ఆరంభానికి పూర్వమే క్రిప్సు బ్రేడ్ యూనియనులతో క్లిష్టమైన చర్చలు జరిపివచ్చారు స్టెర్లింగు విలువ తగ్గింపువల్ల జీవనవ్యయం హెచ్చుతుందని కార్మిక నాయకులు భావిస్తున్నారు

పారిశ్రామికులు తాము వాగ్దానంచేసిన ప్రకారం లాభాలను పరిమితం చేసుకొని పక్షాన రాగల బడ్జెటులో కానుకం ద్వారా లాభాలు పరిమితంచేయబడతవని కూడా క్రిప్సు హెచ్చరిక చేశారు

కార్మికుల వేతనాలు పెంచకపోవడంలో కూడా క్రిప్సు చాలా పట్టుదలగానే ఉన్నారు అయితే అల్ప వేతనాలు గల వారికి ఇది వర్తించదు

క్రిప్సు తన ఉపన్యాసంలో స్టెర్లింగు విలువ తగ్గింపు గురించీ, వాషింగ్టను నిర్ణయాలను గురించీ వెనుక చెప్పిన మాటలే చెప్పారు

ప్రస్తుత పార్లమెంటు సమావేశం ప్రతిపక్ష నాయకుడైన చర్చిలు కోరికపై పొడిగించబడింది క్రిప్సు తన ఉపన్యాసంలో చాలాసార్లు ఎత్తిపొడిచినా చర్చిలు రాయివలె కూర్చుండి చలించలేదు

విశ్వాస తీర్మానం

కామన్సు సభలోనూ, లార్డ్సుసభలోనూకూడా, ప్రభుత్వ ఆర్థిక విధానానికి ఆమోదాన్ని కోరుతూ ఒక ప్రభుత్వ తీర్మానం, విశ్వాస తీర్మానానికి తుల్యమైనది, ఒకటి ఉన్నది

స్టెర్లింగు విలువ తగ్గింపువల్ల బ్రిటను తన చిక్కులలోనుండి బయటపడుతుందనీ, లేనిచో నిరుద్యోగ సమస్య పైబడుతుందనీ, డాలరుస్టెర్లింగు సమస్య పరిష్కరించడానికి ఇంకా అప్పుచెయ్యడం బ్రిటనుకు ఇష్టంలేదనీ, డాలరేతర ప్రాంతాలనుస్థ వాణిజ్యనిరోధం తొలగించడానికి బ్రిటను త్వరలో మార్గాలు సూచిస్తుందనీ, వాషింగ్టను సమావేశాన తన చర్చలను సర్వదా సాగించడానికి బ్రిటను, అమెరికా, కెనడాలకు సంబంధించిన అత్యున్నతాధికారులు త్వరలో నియమించబడనున్నారనీ క్రిప్సు పార్లమెంటులో తెలిపారు

వాషింగ్టన్ సమాలోచనలు విజయవంతమైనవి

వాషింగ్టను సమాలోచనలు చాలా విజయవంతమైనవనీ, వాటిఫలితంగా పశ్చిమ రాజ్యాలమధ్య ఆర్థిక వ్యత్యాసాలు హెచ్చడం నిలచిపోయి, వారి రాజకీయ రక్షణ సంబంధాలకు ప్రమాదం తప్పిందనీ స్టెర్లింగువిలువ తగ్గించబడింది కనుక ఇక అమెరికాకు సరుకులు విక్రయించడం సులభమవుతుందనీ, స్టెర్లింగు మారకంరేటు అస్థిరంగా ఉంచాలనే సూచన ఆచరణయోగ్యం కానీ క్రిప్సు అన్నారు

కన్సర్వేటివ్‌పక్ష అభినందన తీర్మానం

లండను, సెప్టెంబరు 28 ప్రతిపక్ష నాయకుడు విన్‌స్టన్ చర్చిలు నేడు పార్లమెంటులో ఖండన తీర్మాన తుల్యమైన సవరణ ప్రతిపాదన చేయనున్నారు దీనిని పార్లమెంటువారు ఆమోదించినట్లయితే ప్రభుత్వంపడిపోయిమళ్ళీ ఎన్నికలు జరుగవలసి ఉంటుందిగాని అధిక సంఖ్యాకులైన లేబరు సభ్యులుగల పార్లమెంటు ఈ సవరణను ఆమోదించే అవకాశం బహుస్వల్పం

నాలుగేళ్ళు ఆర్థిక వ్యవహారాలను తారుమారుచేసిన దానికి ఫలితంగా ప్రభుత్వం వారు, కోశాధ్యక్షుని వాగ్దానాలకు విరుద్ధంగా, స్టెర్లింగు విలువను తీవ్రంగా తగ్గించడం శోచనీయమనీ, దుష్ప్రభుత్వం అందరికీ ఉద్యోగాలు కల్పించి దేశ పౌరాణ్యాన్ని పునరుద్ధరించలేదనీ, మూలవ్యాధి నివారణచేయకే తాత్కాలిక [illegible] ఒక దాని తర్వాత ఒకటి చేస్తూ [illegible] కన్సర్వేటివు సవరణ ప్రతిపాద [illegible]

వెనుకబడిన దేశాలకు అమెరికా సహాయం

విదేశాంగశాఖ ఉపమంత్రి ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబరు 27 వెనుకబడిన దేశాలలో అమెరికన్ పౌరులు ఇతోధికంగా పెట్టుబడులు పెట్టడానికి అనువైన పరిస్థితులు కల్పించాలనీ, పెట్టుబడిదారులకు తగిన రక్షణలు కల్పిస్తూ ఆయా దేశాలతో ఒడంబడికలు వ్రాసుకోవడానికి అమెరికన్ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నించ గలదనీ, అమెరికా సహాయ విదేశాంగమంత్రి జేమ్స్ ఇ వెబ్ దిగువసభ విదేశ వ్యవహారాల సంఘంలో ఈ వేళ ప్రకటించెను ఈ ఒడంబడికలలో ఈ క్రింద పేర్కొన్న మరఱులు హామీలు చేర్చడానికి ప్రయత్నించడం అవుతుంది

1 ఇతరదేశాల పెట్టుబడిదారులకు ఏయే రకపాయాలు కల్పించబడుతున్నవో అవి అన్ని అమెరికన్ పెట్టుబడిదారులకు కూడా నిర్వివక్షతగా ఇవ్వాలి

2 సాధ్యమైనంతవరకు తమ సంస్థలను తాము యథేచ్ఛగా నడుపుకోడానికి అమెరికనకు అవకాశం ఇవ్వాలి

3 ప్రభుత్వం సంస్థలను స్వాధీనపరుచుకుంటే, స్వంతదారులకు తగిన నష్టపరిహారం ఇవ్వాలి

4 వచ్చే లాభాలలో ఎంతభాగం ఏవిధంగా స్వదేశానికి తరలించుకోవచ్చునో అసందిగ్ధంగా ఉద్దేశించడానికి ప్రయత్నించడం అవుతుంది

5 ఎగుమతి దిగుమతి బాంకు ఈ పెట్టుబడులను గ్యారంటీ చేయగలదు

అధ్యక్షుడు ట్రూమన్ నిర్వచించిన కార్యక్రమంలోని 4వ అంశాన్ని అమలు జరపడానికి లోగడ ఒక బిల్లు తయారు చేయబడింది ఈ బిల్లుమీద విదేశాంగశాఖ వారు తయారుచేసిన ఒక ప్రకటనను వెబ్ కమిటీ సమావేశంలో చదివి వినిపించెను పై జెప్పిన అంశాలు ఈ ప్రకటనలో ఐక్యరాజ్య సమితి అధ్యర్థాన ఈ విధమైన సమిష్టి సహకార కార్యక్రమమును చాటించడం చాలా ప్రయోజనకర మని వెబ్ అనెను

'జెరూసలేములో ఐక్యరాజ్యసమితి అధ్వర్యం పనికిరాదు

ఇస్రాయిల్ ప్రతిఘటన

ఫ్లషింగ్ మెడోస్, సెప్టెంబరు 27 జెరూసలేముపై ఐక్యరాజ్యసమితి అధికారం ఉండరాదని ఈ వేళ ఇస్రాయిల్ అధికార పూర్వకంగా ఐక్యరాజ్యసమితికి తెలియజేసింది ఐక్యరాజ్యసమితి అధికారం ఒక దేవాలయాలకే వర్తించాలికూడా ఇస్రాయిల్ అభిప్రాయపడింది

ఐక్యరాజ్యసమితిలో ఇస్రాయిల్ ప్రతినిధిగా ఉంటున్న ఇబాన్ నిన్నరాత్రి ఐక్యరాజ్యసమితి సమావేశం ఇస్రాయిల్ నుండి జెరూసలేమును వేరు పరచడానికి వీలులేదని అన్నాడు జెరూసలెంలో ఉన్న సైన్యాలన్నీ తొలగించి వేయాలని చేయబడిన సూచనగూడా ఇబాన్ అంగీకరించలేదు అలాగచేస్తే జెరూసలేము చుట్టూఉన్న అరబ్ సైన్యాలు అణిగి మణిగి ఉండిపోవలసి వస్తుందని కూడా ఈయన అభిప్రాయపడ్డాడు

లార్డ్సు సభలో కన్సర్వేటివు పక్ష అధ్యక్షుడు లార్డు వూల్టను కూడా ఒక సవరణ ప్రతిపాదిస్తున్నారు పార్లమెంటు 3 రోజుల దర్శనముగిసే సమయానికి ప్రభుత్వప్రతిపాదనను ఎదుర్కొనడానికి 4 సవరణలు సిద్ధంగా ఉన్నవి

ప్రతిపక్షం తరఫున అలిశరు స్టాన్లీ మాట్లాడుతూ, తమకు ప్రభుత్వంలోవిశ్వాసంలేదనీ, ప్రభుత్వ తీర్మానానికి అంగీకరించడం అక్రమమనీ, ఈమూడురోజుల చర్చ ముగిసేలోగా వోటుకు పెట్టదగిన సవరణ తాము ప్రతిపాదిస్తామనీ, ఈప్రభుత్వంవారు బ్రిటను ఆర్థిక సమస్యలపై పెత్తనంవహించిన కాలంలో ఏర్పడిన తీవ్ర పరిస్థితుల నెదుర్కొనడానికి ప్రభుత్వంవారు చేసిన అనేక ప్రక్రియలలో స్టెర్లింగు విలువతగ్గింపు ఒకటి అనీ, ఇది పరూదకరమైన ప్రక్రియ అనీ, ప్రపంచమంతటా విశ్వాసం కోల్పోయిన (లేబరు) ప్రభుత్వం స్వేచ్ఛామారకం నడిపించుకొనక, స్టెర్లింగు మారకపు రేటు అస్థిరంగా ఉంచితే బాగుండేదనీ అన్నారు

రష్యాపై సమితికి చైనా పిర్యాదు

నేరారోపణల సారాంశము

లేక్‌సక్సెస్, సెప్టెంబరు 27 చైనా రాయబారవర్గ నాయకుడైన డా॥ టి ఎఫ్ ట్సియాంగ్ ఈ వేళ ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఉపన్యసిస్తూ సోవియట్ యూనియన్‌మీద ఐక్యరాజ్య సమితిఎదుట ఈ క్రింది నేరారోపణలు చేయవలసిందిగా చైనాప్రభుత్వం తనకు ఉత్తర్వు చేసిందని చెప్పెను అయితే నేరారోపణ వివరములను మాత్రం ఆయన ప్రకటించలేదు ట్సియాంగ్ చేసిన ఆరోపణల సారాంశం స్థూలంగా ఇది —"1945 ఆగస్టు 14వ తేదీన చైనాతో చేసుకున్న మైత్రి ఒడంబడికను సమితి ప్రణాళికను రష్యా ఉల్లంఘించింది ఇందువల్ల చైనాయొక్క రాజకీయ స్వాతంత్ర్యానికీ, స్వారాజ్యానికీ, దూర ప్రాచ్య శాంతికీ ముప్పు వాటిల్లింది"

అసెంబ్లీ చర్చనీయాంశ ప్రణాళికలో యీ నేరారోపణను చేర్చవలసిందని ట్సియాంగ్ జనరల్ కమిటీని కోరెను జనరల్ కమిటీ ఈ వేళ సాయంత్రం 7-30 కు (గ్రీన్‌విచ్ కాలమానం) సమావేశమై ట్సియాంగ్ విజ్ఞప్తిని పరిశీలిస్తుంది

కాంటన్‌కు 125 మైళ్లలో కమ్యూనిస్టు సేనలు

కాంటన్, సెప్టెంబరు 27 చైనా కమ్యూనిస్టుసైన్యాలు కాంటన్‌కు ఉత్తరదిశన 125 మైళ్ళలోకివచ్చారు అని తెలుస్తున్నది. దండయాత్ర చేస్తున్న ఈసైన్యంలో చాలాభాగం కూటువమూకలేనీ, జనరల్ చెన్‌కాంగ్ 148వ పటాలానికి చెందిన సైనికులుకూడా ఇందులోఉన్నారని, తెలుస్తున్నది

హునాన్ రాష్ట్రంలోని జనరల్ లిన్‌సియాంగ్ సైన్యాలు కాంటన్‌మీదికి ఇంకాదండయాత్ర ప్రారంభించకపోవడానికి కారణాలు రెండువున్నవి

(1) జాతీయపక్ష సైన్యాలు ఇంతతక్కువమేరలో ఇంతతక్కువ సంఖ్యాబలంతో ఇదివరకెప్పుడు కేంద్రీకరించబడలేదు సైనికపరిస్థితులు జాతీయపక్ష సైన్యానికి అనుకూలంగా ఉన్నవి

(2) కాంటన్‌కు ఉత్తరంగా 270 మైళ్లదూరంలో హాంగ్‌యాంగ్ ప్రాంతంలో జనరల్ పాయ్‌చుంగ్‌సీ నాయకత్వాన 2,00,000 మంది జాతీయపక్ష సైనికులు విడిసియున్నారు వీరిని ముందుగా తరిమివేస్తేగాని కాంటన్ మీద దండయాత్రచేయడం సాధ్యపడదు

భారతీయునికి అంతర్జాతీయ బ్యాంక్ అధ్యక్షపదవి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28 అంతర్జాతీయ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి గవర్నర్ల బోర్డువారు వాషింగ్టనులో సమష్టిగా సభచేసి రాబోవు వార్షిక సభలో క్రొత్త అధికారుల ఎన్నిక యగువరకు గవర్నర్లబోర్డులో భారత ప్రతినిధి అధ్యక్షునిగా ఎన్నుకొనిరి చైనా, ఫ్రాన్సు, బ్రిటన్, అమెరికా గవర్నరులను ఉపాధ్యక్షులుగా ఎన్నుకొనిరి 5వ వార్షిక సమావేశములను 1950 సెప్టెంబరులో ప్యారిస్‌లో జరుపుటకు సభవారు నిర్ణయించిరి

అధ్యక్షపదవికి భారత ప్రతినిధిని ఎన్నుకొన్నందుకు అంతర్జాతీయ ద్రవ్యనిధి భారత గవర్నరు సర్ చింతామణి దేశ్‌ముఖ్‌గారు బోర్డువారికి కృతజ్ఞతలు వెలడించిరి

బాఖ్లే ఢిల్లీ ప్రయాణం

భారత ప్రభుత్వంతో సంప్రతింపుల నిమిత్తం

సికింద్రాబాదు, సెప్టెంబర్ 28 భారత ప్రభుత్వ సంస్థాన శాఖతో సంప్రతింపులకై హైద్రాబాదు సంస్థాన ప్రధాన సివిల్ పరిపాలనోద్యోగి డి ఎస్ బాఖ్లే గారు ఈ ఉదయం ఢిల్లీకి వెళ్లారు.

ప్రస్తుతం ఝాన్సీలో వున్న మిలిటరి గవర్నర్ మేజర్ జనరల్ చౌధరీ గారు కూడా నేడు ఢిల్లీకి చేరి బాఖ్లే గారితో కలుస్తారు (యు ప్రె)

చౌదరీ ఢిల్లీప్రయాణం

ఝాన్సీ, సెప్టెంబరు 27 హైదరాబాదు మిలిటరీ గవర్నరు మేజర్ జనరల్ చౌధరీ ఈ వేళ విమానంలో హైద్రాబాదునుండి ఇక్కడికివచ్చారు ఝాన్సీకి సమీపంలో ఉన్న బబీనా అనే మిలిటరి కేంద్రాన్ని చౌధరీ దర్శించెను. మేజర్ జనరల్ చౌధరీ ర్యాంకు పదోన్నతి కలుసుకొనడానికిఢిల్లీ వస్తున్నాడు.

దేవాలయ పరిశుభ్రతకు

క్రిమివంశోధకం చికిత్సా గుణములుగల వేపమూల ఔషధములు గంధి

నం 1 "పత్రి" కాండల్ లిండ (నీం) టర్కిష్ బాత్ షేవింగ్ స్టిక్ షేవింగ్ 'కాండ్' మాటికి మాతుపాళ్లు పరిశుద్ధమైన దవియు జంతువుంక్రొవ్వు చేరలేదనియు గ్యారంటీయివ్వబడినది

శుభ్రతకు దైవత్వమునకు దగర సంబంధము కండు ఆదారపడియుండుటతో శుభ్రముగా స్నానము చేయుటకు మనము పరిశుభ్రమైన సబ్బునే వాడవలెను సబ్బులో యేదో యుండవచ్చును కాని గోద్రెజ్‌యొక్క అన్ని టాయిలెట్సుకు వలెనే గోద్రెజ్ చందన సబ్బులో గూడ స్వచ్ఛమయిన మేలైన మూలికా తైలములు ఎస్సెన్సులు దారాళముగా వాడబడినవి ఏవిధమగు జంతుక్రొవ్వు కలియలేదు గోద్రెజ్ చందనపు సబ్బు స్వచ్ఛమైన మైసూరు చందనతైలముతో తయారుచేయబడినది అది హాయిగొల్పు చల్లని మనోహరమగు సువాసనగల సుడుగుపు వుట్టించును పీగడ వంటి యీ మూలికా తైలము మరుగు రోమకూపములను శుభ్రపరచి చర్మమును మొహమాటలేని మనవుగా తేయును చల్లదనము చేకూర్చును గోద్రెజ్ టెటిటబుల్ చందనసబ్బు ఖరీదైన స్నానములకు మంచిది పేరేకలదా యనిమనలో మనము ప్రశ్నించుకొని నిష్పక్షపాతముగా సమాధానము చెప్పుకొనవచ్చును ఎందువల్ల నగగా శరీరమే దేవునియొక్క ఆలయము

Godrej Sandal

గోద్రెజ్ కాండల్
రిజిస్టర్డు (చందన)
టాయిలెట్ (సుస్తైలు) సబ్బులు

ఇతర చందనసబ్బులకంటె తక్కువ ఖరీదులో ఎక్కువ మేలైన సబ్బు

గోద్రెజ్ సోప్సు లిమిటెడ్
మద్రాసు 164 బ్రాడ్వే కొచ్చిన్ 6/36 కల్వెట్టి



ఒక శాస్త్రీయమైన
ఔషధ రాజము
అన్ని విధముల నరముల
బలహీనతకు, మెదడు
బలహీనతకు
అదియే పెరమసాన్
60 టాబ్లెట్ల సీసా 1 కి 5-4 0 మాత్రమే
ప్రసిద్ధిచెందిన అన్ని మందుల షాపుల
లోను స్టోర్సులోను దొరకును
మీరు వైద్యుడా యీక్రింది ఎడ్రసుకు
వ్రాయవచ్చు
అమెరికన్ ప్రొడక్ట్స్ కో
లిమిటెడ్
43 పోర్ట్స్ వీధి బొంబాయి

వర్తకులకు హామీ

పిల్లల ఆరోగ్యమునకు జె డబ్ల్యు
డిపోస్ గ్రైప్ వాటర్ గుణమునకు పూ
యని బిల్లుపైన వ్రాసి ఇవ్వవచ్చుననిన్నీ గు
మీయలేదన్నవారికి డబ్బు వాపసుచేసి మామం
వసూలు పొందవచ్చుననిన్నీ వర్తకు లందరికి
హామీ ఇచ్చుచున్నాము
వి. యస్ నారాయణ సన్సు,
H O కాకినాడ
బ్రాంచీలు : విజయవాడ విశాఖపట్నం
అనకాపల్లి విజయవగరం

స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు
(1-5-1949 నుండి ధరలు తగ్గించబడినవి)
నాణ్యతకు గ్యారంటీ
ఎల్లప్పుడు కాంతిగా నుండును
ఆకర్షణీయమైన
ఆకారములలో
అనేకరకములకలవు
తగిన తూకములలో
సరసమైన ధరలకు
దొరకును
I.M.M.C. MADRAS
దిగువచోట్ల మా నమ్మకస్థులు
మా రూమునందు సరకును చూడండి
ఇండియన్ మెటల్ అండ్ మెటలర్జికల్ కార్పొరేషన్,
(1) 418 మింటు వీధి, మద్రాసు కి
(2) 22/522 బిగ్‌బజార్ వీధి కోయంబత్తూరు,
(3) నెం 169/1429 30 మెయిన్ రోడ్డు కార్ స్టాండువద్ద శేవాపేట సేలం
(4) (శ్రీ అగస్త్య ఏజెన్సీస్)
67 సౌత్ కార్ స్ట్రీట్ చిదంబరం
(5) (ఇండస్ట్రియల్ సర్వీసెస్)
12 ఏ మీనాక్షి కోయిల్ వీధి (తూర్పు చిత్ర వీధి సౌత్ ఎక్స్టెన్షన్) మదురై
(6) (ది కన్నడ కమర్షియల్ కార్పొరేషన్ లిమిటెడ్) మూగాజిమాన్షన్ మవుపేట, బెంగుళూరు సిటీ
తగ్గింపు ధరలకు మా స్పెషల్ డీలర్లందరివద్ద గూడ దొరకును.

శుక్రశక్తి
(గవర్నమెంటు రిజిస్టర్డు)
ధాతుపుష్టి లోపము బహిష్టుక్ర భంగము
వంధ్యత్వహీనత పొగొట్టి యౌవనశక్తి బలము
ధాతుపుష్టి వృద్ధిపరచును పెద్దది రు 6/ బి
చిన్నది రు 4/ బి పి రు 0 14 0 బి
అగ్నిరాజ్
అమ్లాదికృత అజీర్తి వాయువు క్రిమి
నొప్పులు తదితర కడుపు నొప్పులు అన్నిటికి
పోగొట్టును ఖరీదు రు 3/ పి పి 14 అజాం
లాభకరమైన వ్యాపార షరతులు తాలూకు
ఇంగ్లీషులో స్పష్టంగా వ్రాయండి
DACCA OUSHADHALAY LTD [A M]
56C Beadon St Calcutta

కృష్ణానది వరదల వల్ల లంకగ్రామాల విధ్వంసం

ప్రజలకూ, పశువులకూ అపారనష్టం

వరదబాధితుల సహాయం నిమిత్తం ప్రముఖుల విజ్ఞప్తులు

(స్వకీయ విలేఖరి)

మచిలీపట్నం, సెప్టెంబరు 27 కృష్ణానది వరదలవల్ల నష్టపడిన బందరు, తిరువూరు తాలూకా ప్రాంతములను నేడు నేను పోయిచూచితిని ఈ యేడు వచ్చిన వరద 1908 లో వచ్చిన వరదకంటె కొంచెం తక్కువని తెలిసినది అయినా, శ్రీకాకుళం, మోసీదేవిలకద్ద ఈ ఏడాది వచ్చినంత వరద ఇదివరకు ఎన్నడూ రాలేదు గురువారంనాటి అర్ధరాత్రిప్పుడు అకస్మాత్తుగా నది పొంగింది మరుసటిరోజల్లా ప్రవాహం హెచ్చుతూనే వున్నది లంకల లోనూ, వరదగట్టు నానుకొనివున్న గ్రామాల ప్రజలు వెనుదిరిగి చూసుకోవడానికి అవకాశం లేకుండాపోయింది గాజుల్లంకా, పోతార్లంకా, ఆముదాల్లంకా, బొబ్బర్లంకా, చెరువాల్లంకా, పోచిగానిలంకా, మరి 25 చిన్న పెద్ద గ్రామాలు పూర్తిగా మునిగిపోయినవి ఇవన్నీ కృష్ణానదిలోని లంకలలో గలవి కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందినవి మట్టి, పూరిగుడిసెలన్నీ కొట్టుకు పోయినవి పక్కా ఇండ్లు కొన్ని కనిపిస్తున్నవి గాని, అవికూడా దెబ్బ తిన్నట్లే చెపుతున్నారు ప్రజలు ఇళ్ళకప్పులపైనా, చెట్లపైనా, ఎక్కారు ప్రవాహంలో కొట్టుకుపోతున్న చాలామందిని రక్షించడం జరిగింది వరదలో చిక్కుబడిపోయిన వారిని పడవల్లలో మోటారు లాంచీలలోనూ ఎక్కించి సమీపంలోని కొల్లూరు వెల్లటూరు, పెనుమూడి, దోసపూడి, మొదలగు గ్రామాలకు చేర్చారు కనివాకంపాడు పెదర్లంకనుంచి 35 మంది మనుష్యులను కొల్లూరు తీసుకుపోతున్న ఒక పడవ ప్రవాహమధ్యంలో మునిగిపోయినట్లు తెలిసినది 18 మంది మునిగి కొట్టుకుపోయారట చేలకాలది పశువుల కొరైలు శవాలు ప్రవాహంలో కొట్టుకు వచ్చినవి, మనుష్య ప్రాణాలకేమైనా నష్టం కలిగిందేమో చెప్పడానికి అవకాశం లేకుండా వుంది

లంక గ్రామాలలోని 5 వేల ఇళ్ళలో నూటికి 5 ఇళ్ళు ఏమైనా మిగిలాయేమో గానిమిగతావన్నీ మునిగి ధ్వంసమయిపోయాయి కార్మికవర్గము ముఖ్యంగా హరిజనులు దాదాపు 5 వేలమంది నిరాధారులు నిరాశ్రయులైనారు మెరప, కందిచోళ్లు, జొన్నలు, మొదలయిన పైరులు వేసిన 25 వేల ఎకరాలు తుడిచిపెట్టుకుపోయాయి ఇటీవలే కోతలు జరిగిన నువ్వుపంట అంతా కొట్టుకుపోయింది పశువులలో నూటికి 75 పాళ్లు, కొరైలు పూర్తిగానూ చనిపోవడమో కొట్టుకుపోవడమో జరిగింది.

చల్లపల్లి జమీందారుగారు స్వయంగా తమ మనుష్యులను వెంట పెట్టుకొని వరద బాధితులకు సహాయము చేశారు వీరు దాదాపు 8 వేల పశువులను రక్షించి తమ పొలాలలో మేపుతున్నారు ఉప్పలపాటి అంబయ్య, భోగాది మాణిక్యారావుగార్లు వందలాది మనుష్యులను పశువులను రక్షించి ఆహార, గ్రాసాలు ఒసగుతున్నారు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గో. కా సుబ్బయ్య దివి తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి మధుసూదన రావుగార్లు నాయకత్వాన కాంగ్రెస్ సేవాదళంవారు గ్రామస్థుల తోడ్పాటుతో బాధితులకు ఎంతో సహాయం చేశారు

బందరు తిర్ డి ఓ కె పి కామ్యుల్ వెంకట సుబ్బయ్య ప్రభృతి కాంగ్రెసు వారితోకలసి నేడు శ్రీ కాకుళం నడకదురు కొక్కిలగడ్డ మొదలగు గ్రామాలలో సహాయ శిబిరాలు ఏర్పాటు చేశారు వరద బాధితులకు ముఖ్యంగా కార్మికులకు ఆహారాది సౌకర్యాలు చేయుటకు ఈ గ్రామాల ప్రజలు తామంతట తామే ముందుకు వచ్చారు నిరాశ్రయులయిన వందలాది కార్మికులకు నడకదురు కొక్కిలిగడ్డ గ్రామాలమధ్య నదిఒడ్డునే అచ్ఛాదనం లేకుండా ఉన్నారు

ఆదివారం సాయంత్రంనుంచి ప్రవాహం తీస్తున్నది ఇప్పటికి 5 అడుగునీరు తగ్గింది

ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గో రా పాటి సుబ్బయ్యగారట్లు వ్రాసికి వరద ప్రమాదం తెలిసిన తోడనే దివిసీమాలూకాలో యాదవ, వాడపాలెం, కొత్తపాలెం, మోపిదేవి, నాగాయతిప్ప, చిరగోల్లంక, శ్రీకాకుళం ప్రాంతాలకుపోయి విచారించితిని యిదివరకు ఎన్నడు రావంత తీవ్రంగా వరద వచ్చుటచే రైతులు, కూలీలు అల్లాడి పోతున్నారు మధ్య లంకలప్రజలు ఒడ్డుకు చేరుటకు తగినన్ని పడవలు సిద్ధంగాలేక పోవుటవల్ల అచటనే నిలచి పోవలసి వచ్చినది లంకగ్రామ ప్రజలకు కల్గిన నష్టం కొట్లకు మించినది.

పంటలేకాక, పశువులు గొర్రెలు మేకలు లక్షలాదిన్నీ పశువులచావిళ్ళు, పూరియిండ్లు యావత్తు కొట్టుకొని పోయినవి గ్రామాలు మునిగిపోవుటవల్ల పెంకుటిండ్లు సహితం నేలకూలినవి ఇండ్లలో వున్న పనిముట్లు, ధాన్యాదులు ధ్వంసమైనవి కేలకొలది ప్రజలు నిలువ నీడలేక తిన తిండిలేక అల్లాడుచూ, వదిగట్టు మీద కాలంగడుపుచున్నారు నదిమధ్య భాగంలోని ప్రజలకు ఎట్టి సహాయం అందుటలేదు అధికారులు, ప్రజలు నిద్రాహారములు లేక కట్టలు సంరక్షణ చేస్తున్నారు

ఆపత్సమయంలో ప్రక్క గ్రామాల వారు సహాయపడుచున్నారు గాని వరద తగ్గి వారి యథాకృషి సాగించువరకు ఎన్నో బాధలు పడవలసి వచ్చును ప్రభుత్వం ప్రజాసంస్థలు వెంటనే దీనిపై కార్యక్రమం ప్రారంభించాలి

వరద తగ్గిపోవువరకు మనుష్యులను పశువులను పోషించాలి యిండ్లు నష్టపోయిన వారికి గృహనిర్మాణమునకు కావలసిన కలప సప్లయి చేయించాలి, ఆహారపదార్థములు మరల వ్యవసాయకృషి సాగించుటకు అవసరమైన పశువులు, విత్తనాలు వెంటనే సప్లయి చెయ్యవలెను వస్త్రములు లేనివారికి వస్త్రములు సప్లయిచెయ్యాలి నదిచివర గ్రామాదులకు చచ్చిపోయిన జంతువులన్నియు చేరి దుర్వాసనతో వ్యాధులు రాకుండ ఆరోగ్యశాఖవారు వెంటనే జాగ్రత్త తీసికోవలెను కరవునిధి నుండి సత్వరసహాయం జరగవలెను ప్రతి గ్రామంనుండి, వరదబాధితులకు ద్రవ్యం ధాన్యం మున్నగునవి ఎవరికి తోచినవి వారు వసూలుపరచి దిగువ అడ్రసుకు పంపవలెను కాంగ్రెసు కిసాన్ తదితర అనుబంధ సంస్థలు, కార్యకర్తలు నష్టపడినవారికి సహాయం చేయవలెను నష్టంయొక్క వివరాలు కావలసిన సహాయం స్టేటుమెంటు తీసుకొని పంపుచూ, స్థానికాధికారుల సహాయంతో ప్రజలకు తోడ్పడవలెను కష్ట సమయంలో ఆదుకొనుట కంటెమించిన సేవ మరొకటి లేదు గాన ఆంధ్రదేశ ప్రజలు ఉదారభక్తిగా నిధిసేకరించి వారికి కృష్ణానదవరద బాధితుల సహాయనిధి, ఆంధ్ర రాష్ట్ర కిసాన్ కాంగ్రెసు, ఆంధ్రరత్న భవనం, విజయవాడకు పంపగోరుచున్నాను

పెనమలూరు సుబ్బయ్యగారి విజ్ఞప్తి

సంజులు, సెప్టెంబర్ 27 బందరు నియోజకవర్గానికి తాలూకా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి పెనమలూరు వెంకట సుబ్బయ్య (యస్ ఎల్ ఎ) గారు ఈ విధముగా విజ్ఞప్తి గావించుచున్నారు ఆంధ్ర దేశములో సంభవించిన తుపాను మూలముగా అనేక జిల్లాలలో ప్రజలకు అపార కష్టనష్టములు కలిగినవి. కర్నూలు జిల్లాలో భీకర గాలులకు కార్మికులకు యీ తుపాను దెబ్బ విపరీతమగు కష్టములకు గురి చేసినది అనేక ప్రాంతములలో వర్షాధిక్యత చేతను, వరదల వల్లను యిండ్లు కూలిపోయి అనేకులు నిరాశ్రయులై అవస్థపడుచున్నారు బందరుతాలూకా పట్టణము గోపాలపురం ముప్పాతిక భాగము యిండ్లు పడిపోయినవి పంట కూడ విపరీతముగు దెబ్బ తిన్నది కుందు, పాతేరు, మొదలగు నదుల పరిసరములలో గల పారవంతముగు భూమిలో పంట చెడిపోవడమే కాక, కొన్ని సంవత్సరముల వరకు భూమి వ్యవసాయ యోగ్యము కాకుండా చెడిపోయినది పంట తయారు అయి వచ్చు వరకు, ఆహారము కొఱకు స్వవసాయపు పనుల కొఱకు రైతులు నిల్వ యుంచుకొనిన కొద్దిపాటి ధాన్యము కూడా చెడిపోవడము సంభవించినది కొన్ని పశువులు, పశుగ్రాసము కూడా నష్టమై పోయినది రైతులు యీ దుర్భరావస్థ నుంచి కోలుకోవలయు నన్న ప్రభుత్వ సహాయము అత్యావశ్యకము కావున ప్రభుత్వము వారు, రైతులకు, కార్మికులకు వెంటనే తగు సహాయము చేయవలయునని ప్రార్థించుచున్నాను పుదారవంతులకు వారు వెంటనే దురదృష్ట వంతులకు తమ సోదరులకు తగు సహాయముచేయ ప్రార్థన బనగానిపల్లెలో తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు ఎల్లోత్రుగు దన్నె వల్లగిట్ల వెంకట సుబ్బారెడ్డి గారి అధ్యక్షతన ఒక రిలీఫ్ కమిటీ ఏర్పాటు అయి యున్నది ప్రజలెల్లరు యితోధికముగా విరాళములివ్వ ప్రార్థన త్వరలోనే జిల్లా కంతటికిని ఒక సంఘము ఏర్పడగలదనీ ఆశించుచున్నారు

నష్టపడిన ప్రజలకు చంద్రమౌళి గారి సానుభూతి

స్థానికశాఖామాత్యుడు కల్లూరి చంద్రమౌళిగారు ఈ విధంగా ప్రకటించుచున్నారు వరదలవల్ల కష్టనష్టములకు గురిఅయిన వారందరికీ నా సానుభూతిని ప్రకటించుచున్నాను గుంటూరు, కృష్ణా, మున్నగు మండలములన్నిటిలో తుపాను బాధకు గురిఅయినవారికి కల్గినకష్టనష్టములను ప్రభుత్వమువారు సేకరించుచున్నారు ఈలోగ అనధికార అధికారసంస్థలు తుపానువల్ల కల్గిననష్టముల యథార్థములు సేకరించి ప్రభుత్వమునకు పంపవలెను ప్రభుత్వమువారు ఉదారముగా సహాయము చేసి ప్రజలకు తోడ్పడగలరని నేను తెలుపుచున్నాను కాంగ్రెసుసంఘములు ఈ సమయమున ప్రజలకుఅండగానిలచి వారికి కల్గినవస్త్రములను ప్రభుత్వమునకు తెలుపవలెను అనధికారులు అధికారులుకలసి ప్రజల కష్టకాలమున ఎంతో తోడ్పడవలసివున్నది

నష్టపడిన ప్రాంతాలలో సంజీవరెడ్డిగారి పర్యటన

చెన్నపట్నం, సెప్టెంబరు 28 మద్రాసు మద్యనిషేధమంత్రి 29 వ తేదీ తిరువల్లూరు కార్యక్రమము రద్దు చేసుకొని తుపానువల్ల నష్టపడిన ప్రాంతాల పర్యటించుటకు 27 న కడప జిల్లా పర్యటనకు జల్లిరి 30 వ తేదీకి మద్రాసు తిరిగి వచ్చుచున్నారు 30 న మద్రాసులో బయలు దేరి దక్షిణాదిన పర్యటించి 5 వ తేదీకి మద్రాసు వచ్చుచున్నారు

బాధితుల సహాయానికి ఒంగోలులో ఏర్పాట్లు

ఒంగోలు, సెప్టెంబరు 25, ఇటీవలి వర్షములు, వరదవల్ల చాలా నష్టము వాటిల్లినదని, నష్టపడినవారికి సహాయము చేయుటకు చాలా సొమ్ము కావలెనని ఒంగోలు సబ్ కలెక్టరుగారు నేడు ఆంధ్రపత్రిక విలేఖరితో సంభాషించుచు నుడివిరి నిరాధారులై ఒంగోలు వచ్చినవారికి ప్రజలు అధికారులు ఆహారాది సౌకర్యములు కలిగించుచున్నారు సహాయపు పనులు చేయునిమిత్త నిధి వసూలుచేసి దుప ఈ తాలూకాకూ, పట్నానికీ సంఘములు ఏర్పాటయినవి దర్శకరాజుపల్లి, రాచవారి పాలెం, కరవది గ్రామాలేకాక, గుండ్లకమ్మ ఒడ్డునవున్న మద్దిపాడు, వెల్లంపల్లి ముల్లవరం, గుండ్లపల్లి గ్రామాలన్నూ, సముద్రతీరానగల జేరరాపాడు, కొత్తపట్నం, ఉల్చి, తూతుకుర్లు గ్రామాలు కూడా చాలా నష్టపడినవని, 16 గురు మనుష్యులుకూడా చనిపోయినట్లు తెలిసినదని వారు చెప్పిరి

రాకపోకల సౌకర్యాలు తంతితపాలా పదుపాయాలు తిరిగి నెలకొల్పడానికి హైవేస్ శాఖవారు, రైల్వే ఇంజనీరింగు శాఖవారు చకచకా పని చేయుచున్నారనికూడా తెల్పిరి

అప్పికట్ల-నిడుబ్రోలు మధ్య రైలుమార్గానికి గండి

పొన్నూరు, సెప్టెంబరు 22 నిన్న రాత్రి, పగలూ ఇక్కడ విడవకుండా వర్షం కురిసింది చలిగాలి ఎక్కువగా వచ్చింది వరిచేలు దెబ్బతిన్నవని అంటున్నారు పూర్తి వివరాలు తెలియలేదు ప్రాణనష్టం వున్నట్లు యెచ్చటనుంచి వార్తలు రాలేదు అరటితోటలు మొదలైనవి కొన్ని దెబ్బతిన్నవి

అప్పికట్ల-నిడుబ్రోలు మధ్య రైలు మార్గానికి గండిపడి రైళ్ల రాకపోకలు నిలిచిపోయినవి మద్రాసు పోయే మెయిలు, పాసెంజరు, రాత్రి 11 గంటల నుంచి యిక్కడ ఆపుచేయబడినవి కుండపోత వర్షంతో, గాలితో, యీరోజు పగలు 12 గంటలవరకు ప్రయాణీకులు రైళ్లలోనే అవస్థపడవలసి వచ్చింది. గండి ప్రాచ్ఛాదనము అయిన తర్వాత యీ మధ్యాహ్నం 12 గంటలనుంచి రైళ్ల రాకపోకలు సాగుతున్నవి

కర్నూలుజిల్లా కాంగ్రెస్ కార్యవర్గ తీర్మానం

కర్నూలు, సెప్టెంబరు 27 ఈ జిల్లాలో గత వారంలో సంభవించిన విపరీత వర్షాలు, వరదలవల్ల నష్టపడినవారి సహాయార్థం రిజర్వనిధిలోనుంచి తగు మొత్తమును ప్రత్యేకించాలనీ, ఇళ్లు పాడైపోయిన వారికి కలప సప్లయిచేయాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ జిల్లా కాంగ్రెస్ కార్యవర్గంవారు వేరు ప్రత్యేకం సమావేశమై ఒక తీర్మానం చేశారు

తీర్మానం ఈ విషయంగా వున్నది కంభం కుప్పుకు నీరు పారకాల్వలకు గండు పడడంవల్ల ఆ చెరువు క్రింద సాగు అయ్యే భూములలోని పైరుకు చాలానష్టం కలుగుతుందనిపించుచున్నది కావున, అధికారులు ఆగండ్ల మరమ్మతుకు వెంటనే పూనుకోవాలి వరదలవల్ల పాడైపోయిన రోడ్లు, డాములు, వంతెనల మరమ్మతుకుకూడా వెంటనే పూనుకోవాలి

ఈ సందర్భంలో తగు చర్యలు తీసికొనేందుకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని నాయకత్వమున యీ జిల్లాలోని శాసన సభ్యులు, జిల్లాబోర్డు సభ్యులు, కాంగ్రెస్ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు గాగల ఒక తుపాను, వరద బాధితుల సహాయసంఘము ఏర్పాటు చేయబడినది దీనికి కె పురుషోత్తమరెడ్డిగారిని కార్యదర్శిగా ఏర్పాటు చేశారు

ప్రభుత్వానికి జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుని విజ్ఞాపన

కర్నూలు జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు ఎన్ శంకరరెడ్డిగారు, వర్షములు వరదలవల్ల ఈ జిల్లాలోకలిగిన నష్టమునువివరిస్తూ నేడు ప్రభుత్వానికి ఒక విజ్ఞాపనపంపారు అందులో వారు ఇట్లా తెలిపారు ఈప్రాంతాలలో ఇట్లా వర్షాలుకురవడము, వరదలు రావడము అరుదు కావున ఇక్కడ ఇళ్లు పీటికి తట్టుకోలేవు కృష్ణా, తుంగభద్రా, హంద్రీనదుల ఒడ్డులయందు, వరికొన్ని ఏరులపక్కనూ ఉన్న గ్రామాలు జలమయములై పోయి, ఇళ్లుకూలిపోవుట, పంటలు చెడిపోవుట, పశువులు మరణించుట, కొన్నిచోట్ల మనుష్యులుకూడ చనిపోవుట మొదలగు నష్టములకు గురిఅయినవి ఈవిధమయిన నష్టములకు గురిఅయినవారికి ప్రభుత్వము తక్కావిడీబుణములిచ్చుట, కలప ఉచితముగా ఇచ్చుట, ధనసహాయము చేయుటద్వారా వీరికి పునరావాస సౌకర్యములు కలిగించాలి

జిల్లాకలెక్టర్ తెలిపినఅంశాలు

కర్నూలు జిల్లాకలెక్టరు పి పి చలపతి మొదలియారుగారు 'ఆంధ్రపత్రిక' విలేఖరితో మాట్లాడుతూ, వర్షాధిక్యం, వరదలవల్ల ఎంతనష్టం కలిగిందో వెంటనే తెలుపవలసిందిగా తహసీల్దారులను కోరినట్లు తెలిపారు జిల్లాలోకల్లా పెద్దదయిన కంభం చెరువులో నీరు గట్లుపారలి ప్రవహించిట్లూ, సిద్ధాపురం చెరువు తూమరికొన్ని చిన్న చెరువులకూ గండ్లుపడినట్లూ తమకు తెలియవచ్చిందనీ, వీటివల్ల నష్టం విషయం ఇంకా తెలియలేదనీ అన్నారు దిగువ మెట్ట వద్దగల 8 మైళ్ళ ఘాట్ రోడ్డు పూర్తిగా దెబ్బతిపోయిందనీ, ఒండ్ల రాకపోకలకు ఎంతమాత్రము పనికి రాకుండా పోయిందనీ అన్నారు నిరాశ్రయులై పోయిన పేదల సహాయార్థం నిధి సూలు చేయుటకు కర్నూలులో ఒక అనధికార సహాయ సంఘము ఏర్పాటు చేసినట్లున్నూ తాము తమకు తోచిన రీతిగా ఉపయోగించుటకు గల కొద్దిపాటి నిధి నుండి దీని కేం ఇవ్వజాలుమనీ, అనిధిని ఎక్కువ భాగం గ్రామాలకు ఉపయోగించవలెననీ అన్నారు

ప్రభుత్వానికిరంగాగారివిజ్ఞప్తి

విజయవాడ, సెప్టెంబరు 28 ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు ఎన్ జి రంగాగారు వర్షాధిక్యం, వరదలవల్ల నష్టపడిన ఒంగోలు ప్రాంతాలు చూసి నేడు ఇక్కడికి వచ్చారు తాము చూచిన అన్ని గ్రామాలలోనూ పంటలు పూర్తిగా చెడిపోయినవనీ, పశువులు చచ్చిపోయినవనీ, రంగాగారు పిటిఐ విలేఖరికి తెలిపారు హరిజనులకు చాలా నష్టం వాటిల్లినదన్నారు ఇళ్లుపోయినవారు తిరిగి కట్టుటకు కావలసిన సామగ్రి వెంటనే సప్లయి చేయడం అవుసరమనీ, మెట్ట పంటలకు నాట్లు తరుణం ఇంకా తప్పిపోలేదు కనుక ప్రభుత్వం ఉచితంగా విత్తనాలు సప్లయి చేయాలనీ అన్నారు ఒంగోలు తాలూకాలోనే 2 లక్షల రూపాయల నష్టం సంభవించి వుంటుందని రంగాగారు అంచనా వేశారు

బాధితుల తిరుగు ప్రయాణం

కృష్ణలో వరద వెల్లువ బాగా తగ్గినందున, గ్రామాలు వదిలి వచ్చినవారు తిరిగి స్వస్థానాలకు వెడుతున్నారు

మదరాసు తమిళ నగరమౌనట

కార్పొరేషన్ కవున్సిలుకు 62 సభ్యుల తీర్మానం

మదరాసు, సెప్టెం 28 "మదరాసు నగరము తమిళనాడు అంతర్భాగమని ఈ కవున్సిలువారు అభిప్రాయ పడుచు మదరాసును విభజించుటనుగాని లేదా, ప్రత్యేక కమీషనర్ పాలిత ప్రాంతముగా చేయుటగాని, కేంద్రపాలిత ప్రాంతముగా చేయుటగాని నూతనముగ ఏర్పడబోవు ఆంధ్ర రాష్ట్ర పరిసరప్రాంతమునకు పక్షపాతిగా వలెనను కోరికలను తీవ్రముగ నిరసించుచున్నారు" అనే తీర్మానము చర్చించుటకు మదరాసు సిటీ కవున్సిలు అక్టోబరు 6వ తేదీని ప్రత్యేకంగా సమావేశమవుచున్నది

పైతీర్మానమును చర్చించుటకు కవున్సిలును సమావేశపరచవలసినదని శ్రీ తాడులింగ మొదలియార్, మరి 61 మంది కవున్సిలర్లు కలసి నోటీసు ఇచ్చినవారిలో శ్రీ కె వెంకటస్వామి నాయుడు యం యల్ సి గారు కూడవున్నట్లు తెలియుచున్నది

తుందనిపించుచున్నది కావున, అధికారులు ఆగండ్ల మరమ్మతుకు వెంటనే పూనుకోవాలి వరదలవల్ల పాడైపోయిన రోడ్లు, డాములు, వంతెనల మరమ్మతుకుకూడా వెంటనే పూనుకోవాలి

ఈ సందర్భంలో తగు చర్యలు తీసికొనేందుకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని నాయకత్వమున యీ జిల్లాలోని శాసన సభ్యులు, జిల్లాబోర్డు సభ్యులు, కాంగ్రెస్ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు గాగల ఒక తుపాను, వరద బాధితుల సహాయసంఘము ఏర్పాటు చేయబడినది దీనికి కె పురుషోత్తమరెడ్డిగారిని కార్యదర్శిగా ఏర్పాటు చేశారు

ప్రభుత్వానికి జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుని విజ్ఞాపన

కర్నూలు జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు ఎన్ శంకరరెడ్డిగారు, వర్షములు వరదలవల్ల ఈ జిల్లాలోకలిగిన నష్టమునువివరిస్తూ నేడు ప్రభుత్వానికి ఒక విజ్ఞాపనపంపారు అందులో వారు ఇట్లా తెలిపారు ఈప్రాంతాలలో ఇట్లా వర్షాలుకురవడము, వరదలు రావడము అరుదు కావున ఇక్కడ ఇళ్లు పీటికి తట్టుకోలేవు కృష్ణా, తుంగభద్రా, హంద్రీనదుల ఒడ్డులయందు, వరికొన్ని ఏరులపక్కనూ ఉన్న గ్రామాలు జలమయములై పోయి, ఇళ్లుకూలిపోవుట, పంటలు చెడిపోవుట, పశువులు మరణించుట, కొన్నిచోట్ల మనుష్యులుకూడ చనిపోవుట మొదలగు నష్టములకు గురిఅయినవి ఈవిధమయిన నష్టములకు గురిఅయినవారికి ప్రభుత్వము తక్కావిడీబుణములిచ్చుట, కలప ఉచితముగా ఇచ్చుట, ధనసహాయము చేయుటద్వారా వీరికి పునరావాస సౌకర్యములు కలిగించాలి

జిల్లాకలెక్టర్ తెలిపినఅంశాలు

కర్నూలు జిల్లాకలెక్టరు పి పి చలపతి మొదలియారుగారు 'ఆంధ్రపత్రిక' విలేఖరితో మాట్లాడుతూ, వర్షాధిక్యం, వరదలవల్ల ఎంతనష్టం కలిగిందో వెంటనే తెలుపవలసిందిగా తహసీల్దారులను కోరినట్లు తెలిపారు జిల్లాలోకల్లా పెద్దదయిన కంభం చెరువులో నీరు గట్లుపారలి ప్రవహించిట్లూ, సిద్ధాపురం చెరువు తూమరికొన్ని చిన్న చెరువులకూ గండ్లుపడినట్లూ తమకు తెలియవచ్చిందనీ, వీటివల్ల నష్టం విషయం ఇంకా తెలియలేదనీ అన్నారు దిగువ మెట్ట వద్దగల 8 మైళ్ళ ఘాట్ రోడ్డు పూర్తిగా దెబ్బతిపోయిందనీ, ఒండ్ల రాకపోకలకు ఎంతమాత్రము పనికి రాకుండా పోయిందనీ అన్నారు నిరాశ్రయులై పోయిన పేదల సహాయార్థం నిధి సూలు చేయుటకు కర్నూలులో ఒక అనధికార సహాయ సంఘము ఏర్పాటు చేసినట్లున్నూ తాము తమకు తోచిన రీతిగా ఉపయోగించుటకు గల కొద్దిపాటి నిధి నుండి దీని కేం ఇవ్వజాలుమనీ, అనిధిని ఎక్కువ భాగం గ్రామాలకు ఉపయోగించవలెననీ అన్నారు

ప్రభుత్వానికిరంగాగారివిజ్ఞప్తి

విజయవాడ, సెప్టెంబరు 28 ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు ఎన్ జి రంగాగారు వర్షాధిక్యం, వరదలవల్ల నష్టపడిన ఒంగోలు ప్రాంతాలు చూసి నేడు ఇక్కడికి వచ్చారు తాము చూచిన అన్ని గ్రామాలలోనూ పంటలు పూర్తిగా చెడిపోయినవనీ, పశువులు చచ్చిపోయినవనీ, రంగాగారు పిటిఐ విలేఖరికి తెలిపారు హరిజనులకు చాలా నష్టం వాటిల్లినదన్నారు ఇళ్లుపోయినవారు తిరిగి కట్టుటకు కావలసిన సామగ్రి వెంటనే సప్లయి చేయడం అవుసరమనీ, మెట్ట పంటలకు నాట్లు తరుణం ఇంకా తప్పిపోలేదు కనుక ప్రభుత్వం ఉచితంగా విత్తనాలు సప్లయి చేయాలనీ అన్నారు ఒంగోలు తాలూకాలోనే 2 లక్షల రూపాయల నష్టం సంభవించి వుంటుందని రంగాగారు అంచనా వేశారు

బాధితుల తిరుగు ప్రయాణం

కృష్ణలో వరద వెల్లువ బాగా తగ్గినందున, గ్రామాలు వదిలి వచ్చినవారు తిరిగి స్వస్థానాలకు వెడుతున్నారు

గాంధి జయంతి

రంగాగారి విజ్ఞప్తి

పొన్నూరు, సెప్టెం 26 గాంధీ జయంతి సందర్భంలో అక్టోబరు 2 నుండి జాతీయ వారంగా పరిగణించి మొక్కవాటు కార్యక్రమం, ఖద్దరు ఉత్పత్తి, నేతమొదలైనవి జరపవలసిందనీ తుపాను బాధితుల సహాయార్థం ఆహారధాన్యాలు, వస్త్రములు గృహనిర్మాణపరికరాలు సేకరించవలసిందనీ తదితర నిర్మాణ కార్యక్రమ కార్య కలాపాలను వృద్ధిచేయటానికి పూనుకోవలసిందనీ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎన్ జి రంగాగారు ఆంధ్రప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నారు కాశ్మీరు, టిబెట్ల విషయంలో గాంధీజీ సూత్రాల కనుగుణ్యంగా ప్రభుత్వం అవలంబిస్తున్న శాంతియుతధోరణిని ప్రజలలో ప్రచారం చెయ్యవలెనన్నారు గాంధీజీ బోధనలను కూడ విరివిగా ప్రచారం చెయ్యవలసిన అవసరం ఎంతో ఉందని రంగాగారన్నారు ఆంధ్రలో ఖాదీఉత్పత్తి ఉద్యమాన్ని తొలగిస్తున్నందుకు నిరోధభావే ఆంధ్ర నిర్మాణ కార్యక్రమ సేవకుల నభినందించారు

సంగ్రహ వార్తలు

చీరాల

స్థానిక ఆర్యవైశ్య యువజన సంఘమునకు ఈ సంవత్సరము నూనె గోవిందరాజులు శ్రేష్ఠిగారి తిరిగి అధ్యక్షుడుగను, శిఖాశెట్టి చిన వెంకటేశ్వర్లు శ్రేష్ఠిగారు ఉపాధ్యక్షుడుగను, మద్దు సుబ్బారావు శ్రేష్ఠిగారు కార్యదర్శిగను, కొత్త రామకృష్ణయ్యగుప్త సిద్ధాంతిగారు కోశాధికారిగను, గొల్లపూడి వెంకటేశ్వర్లుగుప్తగారు సహాయ కార్యదర్శిగను, గుర్లింగం నరసింహస్వామిశ్రేష్ఠి, మేడూరి నాంగేంద్రుడు శ్రేష్ఠి, గ్రంథి ఆదినారాయణగుప్త, గుంటూరు రామమూర్తి, క

మద్రాసులో చేర్చి ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పరచాలి

సరిహద్దుసంఘసభ తీర్మానం

మదరాసు, సెప్టెంబరు 27 - "బెజవాడలో అఖిలాంధ్ర సమ్మేళనము నందు మదరాసు నగరం చెరిసగంగా ఆంధ్రులకు, అరవలకు రాజీమార్గంగా విభజింపగోరుచు, తీర్మానించినాను, అరవ రాయబారవర్గంవారు కాంగ్రెసు వర్కింగు కమిటీ వద్దకు, ప్రధాన మంత్రి వద్దకు రాయబారం వెళ్లి రాజీకి అంగీకరింపక మదరాసంతా కావాలని కోరినందున, యీ సభవారు విజయవాడ తీర్మానంలో మొదటిభాగమునందు సూచించిన ప్రకారము పూర్తి మదరాసును చేర్చి ఆంధ్రరాష్ట్రం వెంటనే నిర్మించుటకు తగు చర్య తీసుకోవాలని మదరాసు ప్రభుత్వం వారిని కోరుచున్నారు" అని నిన్న సాయంకాలం ఆర్. బి. రామకృష్ణరాజు గారి అధ్యక్షతను చెన్నపురి ఆంధ్ర మహాసభ బహిరంగయందు తీర్మానించబడెను

చెన్నపురిలోని పిగ్గులపేర్లు మున్నగు వని అరవపేర్లుగ మార్చివేయు చర్యను ఖండించుచు మరొక తీర్మానము గానించబడెను

అధ్యక్షులు ముందుగ ప్రసంగించుచు, మదరాసులో కొంతైనా ఆంధ్రరాష్ట్రంలో చేరితేగాని రాయలసీమవారు ఆంధ్రరాష్ట్రంలో చేరరనియు, మదరాసు పోయినా ఆంధ్రరాష్ట్రానికి ఒప్పుకోనేటంత ఆంధ్ర అభిమానం గలవారి సంఖ్య రాయలసీమలో చాల తక్కువనియు చెప్పిరి భాషాప్రయుక్తంగా విభజించుట యిష్టంలేకున్నా ఉత్తర మదరాసు దక్షిణమదరాసు అని రెండు భాగాలుగా విభజించి, పరిహద్దులకత్తితో కోసేటట్లుండవు గావున, అంచులలో నున్న అల్పసంఖ్యాకులు తమ రక్షణార్థం డాలని కోరుచున్నారు ధారుకమిటీ నివేదికలలో తమ అభిప్రాయం చెప్పితిమనియు, ప్రత్యేకరాష్ట్రంగా నుండుట కన్న చెరిసగంగా విభజించుటే ఆంధ్రులకు అరవలకుగూడ మేలనియు' తెలిపిరి

సామివెంకటాచలంగారు, అరవమిత్రులు మదరాసు రక్షణ సౌజన్యాన్ని తయారు చేస్తామని తీర్మానాలు చేస్తున్నారు, వారు ప్రధాన నిర్మాణాలకు విరుద్ధంగా కత్తికట్టి యుద్ధం చేయబోతారాయని ప్రశ్నించిరి. మదరాసులోను యితరచోట్ల నున్న దేవాలయాల శిల్పమునుబట్టి నగరం అరవలదని ఒకవాదంగలదు రాష్ట్రమంతట గల దేవాలయ శిల్పమంతా విజయనగరం రాజుల నాటివి కనుక ఒకేమాదిరిగనుంది కనుక ఆ వాదం నిరాధారమనిరి ఆంధ్రమహాసభవారి వైఖరి విపరీతంగా నుందనియు, మదరాసు నగరం ఆంధ్రులకే యుండాలని అభిప్రాయ తెల్పుచు, సగం పుచ్చుకుందామంటున్న బెజవాడ కన్వెంషను తీర్మానం అంగీకరింపక, పూర్తిగ హక్కులు వదలు కొమ్మన్న నాయకత్రయ నివేదికబలపరుస్తూ రాయబారం విడలుట, కేవలం ఒక వ్యక్తి సంతృప్తి పరచుటకు చేసినపనిగాని, పబుగ లేదనిరి ఆంధ్రులంతా ఏకమై బెజవాడ తీర్మానానికి అనుకూలంగా పనిచేయుకోరిరి. నాయకత్రయ నివేదిక అరవలకు మదరాసు నగరాన్ని యిచ్చివేసిందని అసత్యం అరవలు ప్రచారం చేయుచుండగా, బాధ్యతగల కాంగ్రెసు పెద్దలు దాన్ని ఖండించకుండుట శోచనీయం

వెల్లూరుతో కలసిన రాయలసీమ ఆరు జిల్లాలు, సర్కారులు 5 జిల్లాలు, మదరాసులేని రాష్ట్రం వలదన్న రాయలసీమను విడచి, సర్కారు 5 జిల్లాలసు రాష్ట్రం యేర్పరుచుటకన్న, మదరాసులో సగంతో రాయలసీమనుచేర్చి రాష్ట్రం ఏర్పరుపగోరుటే యుక్తము మదరాసులో ఆంధ్ర రాష్ట్రముఖ్యపట్నం ఉంచుటే మంచిది శోకశోట ప్రాంత ముఖ్యపట్నం తయారుచేయుట దండుగ యగును కనుక యీ తీర్మానమే, అరవలకు ఆంధ్రులకు అందరకు సంతృప్తికరమయిన మార్గమని చెప్పి, తీర్మానము ప్రతిపాదించిరి

కర్నూలు శంకరశాస్త్రిగారు, తీర్మానమును బలపరచుచు, బెజవాడ కన్వెంషను తరఫున తాము రాయబారం వెళ్లినపుడు జరిగినదంతా వివరంగా తెలిపిరి అపుడు కళా వెంకటరావు గారు పట్టాభిగారి సమక్షమున "ఛారు కమిటీ నివేదిక చింపబడింది జె. పి. రిపోర్టు చచ్చిపోయింది గత ముప్పదేండ్ల ఆంధ్రోద్యమ కృషి ఫలించలేదు యిక వారు (కన్వెంషనువారు) కృషి చేసుకోవచ్చు" అన్నారనియు, వర్కింగుకమిటీకి రాయబారమపుడు మదరాసుప్రభుత్వం ఆంధ్రుల విద్యపై లోపం తెచ్చి పెట్టిందని చెప్పగా డా॥ పట్టాభిగారు పిలవని పేరంటంగా వచ్చి "ప్రభుత్వం ఆంధ్రులకు అన్యాయం చేయలేదు" అని సమర్థించేరనియు చెప్పిరి

డా॥ కె. వి. స్వామిగారు ఉద్ముడి సామ్నుతో కట్టిన మదరాసు అరవల కెంత మాత్రం విడువమనిరి

పట్టా రాఘవాచారిగారు (ఆ. మ. రాయబారవర్గ సభ్యులు) జనవరి 26 తే. లోగా ఆంధ్రరాష్ట్రం యిస్తేనే మదరాసు పై హక్కులు వదలుకుంటామని మహాసభ వారన్నారని చెప్పి తమ రాయబారవర్గ చర్యను సమర్థించిరి. డి. బ సుబ్బయ్య నాయుడుగారు ప్రసంగించిరి

బులుసు సాంబమూర్తిగారు వందనము లర్పించుతు 29 తే మెమోరియలు హాలులో అనంతశయనం అయ్యంగారి అధ్యక్షతను సభ చేసి, యీ తీర్మానం అమలు జరిపేవిధం ఆలోచిస్తామనిరి

పంచాయతీల బిల్లు

పంచాయతీల చట్టం పెలక్టకమిటి మంత్రి చంద్రమౌళిగారి అధ్యక్షతను సమావేశమయినపుడు, పంచాయతీబోర్డు అధ్యక్షులను, ఓటరులే ఎన్నుకొనేటట్లు నిర్ణయించుట కంగీకరించబడెను 31 వ క్లాజు సవరించబడెను

వస్తువిక్రయం పన్ను

6 కోట్లకుపైగా వసూలు

మదరాసు, సెప్టెంబరు 26 ఏప్రిలు నుండి ఆగస్టువరకు చెన్నరాష్ట్రంలో వస్తు విక్రయం పన్ను రూ 6,10,00,000 వసూలయింది నిరుడీ 5 నెలలలో రు 1,10,000 మాత్రమే వసూలయింది సాలుముగిసేసరికి అనుకున్న మొత్తంకన్న చాలా అధికంగా వసూలు కాగలదని యెంచబడుచున్నది

ఇండ్ల కంట్రోలరు

మదరాసు నగరంలో ఖాళీయగుచున్న యిండ్లనూర్చి జిల్లాకలక్టరుకి కాం దరు తెలియచేయవలసినారు కనుక ఇండ్ల కంట్రోలు చట్టం అమలుజరుపుట కష్టంగా నుంది జిల్లాకలక్టరుకి అనేక పనులన్నందున, ఇండ్ల కంట్రోలు వ్యవహారములు చూచుటకు అకామడేషను కంట్రోలరు అను ప్రత్యేకోద్యోగిని ప్రభుత్వంవారు నియమింపదలచిరి అతనిక్రింద కొందరు డిప్టీకాలెక్టరులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టరులు పనిచేయుగలరు

పెట్రోలు ఆఫీసర్లు

జిల్లాలందున్న ఏరియా కేమనింగు ఆఫీసరు, రీజియనలు ట్రాన్స్‌పోర్టు ఆఫీసరు, 2 పదవులను ఒకటిగా చేసి ప్రభుత్వం వారు ఖర్చులు తగ్గించ నిశ్చయించిరి కేంద్ర ప్రభుత్వంవారు యీ ఖర్చులక్రింద మోటారుబండికి రు 5 చొ॥ యిస్తున్నారు మొత్తం 40,000 బండ్లు కలవు ఖర్చులకు అగ్రాంటు చాలకున్నది. కనుక ముందుగా నెల్లూరు, చిత్తూరు, గుంటూరు జిల్లాలలో యీ మార్పు చేసిచూసి, రత్నాతి తక్కిన జిల్లాలలో గూడ అమలుజరుపదల చినట్లు మంత్రి గోపాలరెడ్డిగారు తెలిపిరి

రాష్ట్రంలో ఆహారనేరములు

మదరాసు, సెప్టెంబరు 27 మదరాష్ట్రములో ఆగస్టు 15 తో అంతమగు పక్షమున 544 ఆహారనేరములు పరిష్కరించిరి ఇందు మిండురలె అనంతపురం జిల్లాలో ఒకటి పరిష్కరించిరి నీలగిరి 2, కడప 2, కర్నూలు 8, మలబార్ 6, చిత్తూరు 9, ద ఆర్కాటు 14, మదరాసు 14, ద కడప 19, బళ్లారి 20, గుంటూరు 25, మధుర 38, రామనాడ్ 39, సేలం 48, తంజావూరు 58, చంగల్పట్టు 60, ద ఆర్కాటు 61, తిరుచినాపల్లి 62, తిరునెల్వేలిలో 63 నేరములు పరిష్కరించబడెను

మొత్తము నేరములలో 376 కేసులలో రు 50 ల వరకు, 35 కేసులలో రు 100 ల వరకు, 12 గురికి రు 500 ల వరకు జుర్మానా విధించిరి 55 కేసులలో నేరస్థులకు ఒక నెల ఖయిదు 43 కేసులలో నెల నుండి 3 నెలలవరకు 4 కేసులలో 3 నెలలకు మించి ఖయిదు విధించిరి, 19 నుండిని విడుదలచేసిరి.

పర్మిటులేకుండా ఆహారధాన్యము కొనినందుకు చిత్తూరుజిల్లా కుప్పంకు చెందిన మర్గం తిమ్మయ్య చెట్టికి రు. 200 ల జుర్మానా, తప్పితే 3 నెలల ఖయిదు విధించిరి

పర్మిటులేకుండా ధాన్యము పుంచుకున్నందుకు కడపజిల్లాలో బి సుబ్బారాయుడు, ప్రొద్దుటూరు వాకిటి రు 500 లు, కూలీ అబ్దుల్ ఖాదర్‌కు రు 300 ల జుర్మానా చెల్లిందనిచో 2 నెలల ఖయిదు విధించిరి

ఆదోనిరైతు యం. ఎ రహిమాన్‌కు పర్మిటులేకుండా ఆహారధాన్యములు దిగుమతి చేసినందున రు 200 జుర్మానా బదులుగా ఒకనెల ఖయిదు విధించిరి

దేశ ఆర్థికరంగంలో గృహపరిశ్రమల స్థానం

మైసూర్ వి టి కృష్ణమాచారి అభిప్రాయం

మదరాసు, సెప్టెంబరు 27 భారత దేశ ఆర్థిక రంగంలో గృహపరిశ్రమలు ప్రముఖ స్థానము వహించును ఇండియా ప్రభుత్వము ఈ సందర్భమున ప్రణాళిక గృహపరిశ్రమలనుగూర్చి పరిశీలించుటకు కొంతసుంది ఉద్యోగులను నియమించి జపాను పంపినది అయితే గృహపరిశ్రమల అభివృద్ధిచేయు బాధ్యత పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వములది! అయియున్నది రాష్ట్రశాసన సభాసభ్యులు ఈ విషయములో శ్రద్ధవహించవలసి యుండుటందని ఇండియా ప్రభుత్వము వారిచే నియమించబడిన ఆర్థిక సంఘాధ్యక్షుడు శ్రీ వి టి కృష్ణమాచారి ఇవ్వాళ ఉదయం ఆంధ్రవాణిజ్య మండలిలో ఇష్టాగోష్ఠి చర్చ సందర్భమున చెప్పిరి

ఆంధ్రవాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ గుంటూరు నరసింహారావు ఎం యల్ ఎ. గారు శ్రీ వి టి కృష్ణమాచారి, ఆర్థిక సంఘ కార్యదర్శి శ్రీ నుజుందార్‌లకు స్వాగతమిచ్చి పూలదండలు వేసిరి

శ్రీ గుంటూరు నరసింహారావుగారు ఆర్థిక సంఘ అధ్యక్షునికి, కార్యదర్శికి స్వాగతమిచ్చుచూ విచక్షణగ పుట్టత్తి చేయుటవలన దేశీయ పరిశ్రమలు అభివృద్ధి అవుసుటలో సందేహములేదు అయితే ముడిపదార్థములు లభ్యము, విడుదలకు బజారు సౌకర్యములు, రక్షణ సరిగాలేదు పరిస్థితులు మారినవి తదనుగుణ్యముగా విధానమును ఏర్పరచు కోవాలని అన్నారు

ఇటీవల ఇండియా డజన్ దేశాలతో పరస్పరవాణిజ్య ఒడంబడికలు చేసుకున్నది ఈ ఒడంబడికలవల్ల విదేశవ్యాపారము వృద్ధి తప్పక అవుతుంది అయితే ప్రభుత్వము అనుకూలవర్తకము చేయుట అవసరము అని అన్నారు

రూపాయివిలువ తగ్గింపువల్ల దేశములోని ఎగుమతి, దిగుమతి వ్యాపారములకు కలుగు ఫలితములనుగురించి ఆర్థికసంఘము వారు జాగ్రత్తగా పరిశీలనచేయవలసి యున్నదనికూడ అనిరి

పరిశ్రమలపై పన్నువిధానము దేశీయ పరిశ్రమల అభివృద్ధిలో విదేశపెట్టుబడుల పాత్రకురించిన రెండువిషయములు ఆర్థిక సంఘమువారి పరిశీలనాలాంశములనుండి మినహాయించబడినవనికూడ శ్రీ నరసింహారావుగారనిరి

ఇష్టాగోష్ఠిచర్చలో మాట్లాడుచు శ్రీ వి టి కృష్ణమాచారి ఇట్లు చెప్పిరి రూపాయివిలువ తగ్గింపువలన పారిశ్రామిక రంగంలో కలిగేమార్పులను జాగ్రత్తగా పరిశీలించవలసియున్నది పాకిస్తాన్ చర్యవలన కొంత ఆసౌకర్యములకలుగవచ్చును ఇండియా ప్రభుత్వం కొద్దిరోజుల్లో తనవిధానమును ప్రకటించగలదని నా విశ్వాసము మనదేశ ఆర్థికములలో గృహపరిశ్రమలు ప్రముఖస్థానము వహించుచున్నవి ఇండియా ప్రభుత్వముకూడ ఈ విషయమై శ్రద్ధవహించినది కమిషనుకూడ పరిశీలించి గృహపరిశ్రమల అభివృద్ధికి శిఫార్సుచేయగలదు మదరాసు ప్రభుత్వప్రతినిధులతో మేము మాట్లాడునప్పుడు వారుకూడ గృహపరిశ్రమలవిషయమై శ్రద్ధతీసుకుంటున్నామని చెప్పిరి.

ప్రపంచములోని ఇతరులవలెనే మనదేశములోకూడ పరిస్థితులు మారినవి దేశము కొనుగోలు మార్కెటుగా మారినది ప్రతివారూ ఉత్పత్తిని చవకచేసి మార్కెటు సౌకర్యములను వృద్ధిచేయవలెను

మూల ధనసేకరణ ఒక పెద్ద సమస్యగా వుంది దీనిని బట్టి విదేశ పెట్టుబడుల గురించిన విధానము కూడా వుంటుంది ప్రజల నుండి మూల ధనమును సంపాదించుటకు మార్గములను అన్వేషించ వలసియున్నది ఇందుకు వర్తక సంఘములు వాణిజ్య మండలులు సూచనలు సలహాలు ఇవ్వవలెను మీకందరికీ తెలిసిన విషయమే ఇది దేశం జాతీయ సంపద మిగుల్చుకోటం, పెట్టుబడి పెట్టటం తెలియని తరగతికి పోతున్నది అందువలన మిగుల్చుకొనుట, పెట్టుబడి పెట్టుట గురించి వారిలో ప్రబోధము చేయుట అవసరం ఈ ప్రబోధము కేవలం ప్రభుత్వ సంస్థల ద్వారా జరిగితే చాలదు స్థానిక సాయకుల తోడ్పాటు అవసరమని అన్నారు

పరిశ్రమలను జాతీయ మొనర్చుట గురించి మాట్లాడుచు మనదేశములోనే గాక ప్రపంచం అంతా పరిశ్రమలను ముఖ్యముగా రవాణా పరిశ్రమను జాతీయము చేయుటకు అభిప్రాయము సుముఖముగా వున్నది. ప్రపంచ పరిస్థితులు అస్థిరముగా వున్నందున ప్రజలు దీర్ఘకాల నిర్ణయములు తీసుకొనుటకు ఇష్టపడుట లేదు అని అన్నారు శ్రీ కృష్ణమాచారి గారు

జాతీయ సంపదను, వినియోగములు అందజా చేయుటకు ఇండియా ప్రభుత్వము ఒక సంఘమును నియమించినదని కూడా చెప్పిరి

శ్రీ గుంటూరు నరసింహారావు గారు అభినందనలు తెలిపిరి

మద్రాసు వార్తలు

కన్యకాపరమేశ్వరీ దేవస్థానము నందు దసరా సందర్భమున 28 తే సా 6 గ సుప్రైమంగళం సోదరుల పాట కచేరి జరుగును

హిందూస్థాన్ స్కౌట్సు సంఘంవారు రాష్ట్రమంతట అక్టోబరు 1 నుండి 7 తేదివరకు బాలభటులవారం జరుపుదురని రాష్ట్రీయ కార్యదర్శి వి ఏస్ రత్నసభాపతి మొదల్యార్ గారు తెలుపుచున్నారు

ఆంధ్ర బాలానంద సంఘంవారి దసరా సరదా ఉత్సవాలు 28 29 తే లందు సా 4-30 గ సెంటుమేరీ హాలులో జరుగును పాటలపోటీలు హాస్య వేషధారణ, నాటకాలు మున్నగునవి జరుగును

చూళయిలో నొక యింటికప్పుపడి అందున్న కమలాబాయి (30) మన్నుగం (19) అనువారలు గాయపడి ఆస్పత్రిలో చేర్చబడిరి

రైలువద్ద మోసం

శ్రీనివాసరావు (మందసా) అనువాడు సెంట్రలుస్టేషను వద్ద మోసం చేసినందుకు అరెస్టుచేయ బడెను ఒక ముసలి ప్రయాణీకుడు పోగనూరికిగల తనటిక్కెట్టు సరిగానుందో లేదో చూడమనియిచ్చగా దానికి బదులు యితడు ప్లాటుఫారంటిక్కెట్టు యిచ్చి వెడలిపోయెను ఆముదుపలి రైలెక్కి పోకారికి చూపగా యీమోసం తెలిసెను 'ప్యాసింజర్సు గైడు' అను రైలు ఉద్యోగి వెంటనే యీ కబురు బుకింగు ఆఫీసులో తెలుపగా శ్రీనివాసరావు టిక్కెట్టు వాపసు యిచ్చి డబ్బుపుచ్చుకొనరాగా అరెస్టుచేయబడెను

పాలార్ ఇరిగేషన్ అభివృద్ధి

మదరాసు, సెప్టెంబరు 26 ఉత్తర ఆర్కాటుజిల్లాలో పాలారు క్రింద ఇరిగేషన్ అభివృద్ధిని చర్చించుటకు ఆజిల్లా యందలి ఏలు, ప్రభుత్వోద్యోగుల సమావేశం ప్రభుత్వ కార్యాలయములో జరిగినది పబ్లిక్ వర్కుల మంత్రి శ్రీ యం భక్తవత్సలం అధ్యక్షత వహించిరి

వి శ్రీరాంగారికి ఎం. ఎ. (ఆనర్సు) డిగ్రీ

వాల్తేరు, సెప్టెంబర్ 26 'బాంకింగ్ అండ్ బిజినెస్ అక్టివిటీ ఇన్ ఇండియా' అనే దానిపై వ్రాసిన థీసిస్‌ను పురస్కరించుకొని వి శ్రీరాం బి ఎ (ఆనర్స్) గారికి ఆంధ్ర విశ్వవిద్యాలయం సిండికేటు వారు ఎం ఎ (ఆనర్సు) డిగ్రీ ఇచ్చుటకు నిశ్చయించిరి

కింతలి

సెప్టెంబరు 24 న ఇక్కడ చికాకోలు సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టరు చే బ్రాంచి పోస్టాఫీసు స్థాపింపబడెను పోస్టుమాస్టరుగా చిగిరిపల్లి అప్పారావు గారిని నియమించిరి

హైదరాబాదు సంస్థానంలో జాగీర్ల రద్దు కార్యక్రమం

28-వ తేదీతో పూర్తి అయే సూచన

హైదరాబాదు, సెప్టెంబర్ 25 ఈ నెల 28 తారీకు నాటికి హైదరాబాదులోని జాగీర్లన్నియును దివానీ ప్రాంతముతో చేరిపోగలవు

దాదాపు రెండున్నరకోట్ల రూపాయల ఆదాయమునిచ్చు 17 పెద్ద పెద్ద (ముస్తాన్నా) జాగీర్లు ఈ నెల 15-24 తేదీలమధ్య ప్రభుత్వమువారు వశపరచుకొనిరి 28 వతేదీనాటికి మిగిలిన జాగీర్లను తీసికొనుట పూర్తి యగును కోర్టు ఆఫ్ వార్డ్స్ క్రింద ఉన్న జాగీర్లనుకూడా దివానీతో చేర్చివేయుచున్నారు.

అక్టోబర్ మొదటివారములోగాని లేక రెండవ వారములోగాని, అన్ని సివిల్ అడ్మినిస్ట్రేటర్లను, జాగీర్ అడ్మినిస్ట్రేటర్ శ్రీ యల్ యస్ గుప్త సమావేశపరచి, జాగీర్ ప్రాంతముల వ్యవస్థను దివానీ ప్రాంతపు వ్యవస్థతో సరిసమానము చేయుటకు అవలంబింపవలసిన పద్ధతులపై చర్యలు జరుపుదురు

ప్రస్తుతము జాగీర్లలో పరిపాలనకు సంబంధించిన కేసులన్నింటిని జిల్లా సివిల్ అడ్మినిస్ట్రేటర్లే విచారింతురు. అప్పీళ్లను జాగీర్ అడ్మినిస్ట్రేటర్ విచారించును

వ్యవసాయ సంస్కరణలు

వ్యవసాయ సంస్కరణ సంఘపు విచారణ అక్టోబర్ మొదటివారములో పూర్తి కాగలదని తెలియుచున్నది అక్టోబర్ మాసాంతమునకు తమ నివేదికను పూర్తి చేయుటకు సంస్కరణల సంఘమువారు కృతనిశ్చయులై యున్నట్లు ఈ సంఘము సందర్శి ఒక ప్రముఖ సభ్యుడు తెల్పెను

కీ శే రాజా కందుకూరి బాల సూర్యప్రసాదరావు గారు

ఏలూరు, సెప్టెంబరు 24 - ఊర్లాం ఎస్టేటు జమీందారు రాజా కందుకూరి బాల సూర్యప్రసాదరావుగారు సెప్టెంబరు 17 న ఇక్కడ చనిపోయిరి వీరికి 35 ఏండ్లు భార్య, ఇరువురు పిల్లలు, ఇరువురు సోదరులు కలరు

కీ శే జి. రామకృష్ణయ్య చౌదరి గారు

ఒంగోలు, సెప్టెంబరు 25 - ఈ పురి మున్సిపల్ కమీషనరు జి రామకృష్ణయ్య చౌదరిగారు, కాలు గైదు రోజులు జ్వర పీడితులై, కంఠవాతంవల్ల మధ్యాహ్నం 12 గంటలకు మరణించిరి, భార్య, నల్గురు ఆడపిల్లలు, ఇద్దరు మొగపిల్లలు గలరు. వీరు యిటీవల ఇక్కడికి వచ్చిరి. స్వ వి

మీరు బాధపడనక్కరలేదు

అనాసిన్ (ట్రేడ్ మార్కు రిజిస్టరు చేయబడినది)

ఏడువకుండా వచ్చు ఈ తలనొప్పులను నేను భరించలేను

ANACIN TRADEMARK REGISTERED తలనొప్పులు, పడిశెము, జ్వరము, కీళ్లవాతము, నరముల బాధ వీటికి అనాసిన్ త్వరితముగా ఉపశమనము నిచ్చును



ANACIN

అనాసిన్ యొక్క 4 చతుర్విధమగు పని

అనాసిన్ లోని వేర్వేరు ఔషధములయొక్క సుగుణములను యునైటెడ్ స్టేట్సులోని సుప్రసిద్ధ డాక్టర్లు ఈ దిగువ విధముగా తెల్పియున్నారు.

ఉండి ఉండి వచ్చు తలనొప్పుబాధతో పిచ్చిఎత్తిపోయిన ఒక వ్యక్తిని ఉదాహరణముగా తెల్పుచున్నాము కొన్ని కొన్ని సమయములలో మన మందరము యిదేవిధమగు బాధను ఏరీతిగానో అనుభవించియే యుందుము కాని యీకాలపు నవనాగరికతమైన జీవితములోని త్వరితగతియే ఇందుకు కారణమని ఎక్కువమంది విషయములో గమనింపబడినది గాలిలేని ఆఫీసులలో ఎక్కువ గంటలు పనిచేయుట యంత్రములరొద వీధులలో తెంపులేని ధ్వని రైలుబండ్ల శబ్దము అలక్ష్యముగా వదుకొనుట పెందలకడ లేచుట, ఇవన్ని ప్రతిరోజు అనుభవించే మానసిక తాపత్రయములకు తోడై మనలను అలసిపోవునట్లు చేసి నరములు దుర్బలత్వమునకు దారి చూపుచున్నవి దీని ఫలితము తీవ్రమైన తలనొప్పియే మీరు గూడా ఇదేవిధముగా బాధపడుచున్న యెడల తలనొప్పి ఎడిశెము జ్వరము, వంటినొప్పి రండరములబాధ కీళ్లవాతము నరముల జబ్బులకు చతుర్విధముగా పనిచేయు అనాసిన్' బిళ్లలు తక్షణమే గుణము నివ్వగలవని జ్ఞాపకముంచుకొనుడు

అనాసిన్" బిళ్లలు తీసుకొన్న కొద్ది సెకండ్లలో నే మీ పొట్టలో కరుగును వెంటనే దానిలోని బాధను అరికట్టు గుణములు మీ శరీరమంతటా వ్యాపించును

"అనాసిన్" మారుపేరుతో వ్యవహరించు అస్పిరిన్ గాను అనాసిన్‌లో పూర్తిగా పరీక్షించబడిన ఫినాసెటిన్, కేఫీన్ శ్రేష్ఠమగు క్వినైన్ మరియు అసిటిల్ సాలిసిలిక్ ద్రావకము సరియగు పాళ్లలో కలుపబడినవి ఆశ్చర్యకరమగు యీ "అనాసిన్" బిళ్ల అనుపత్రులలోను శస్త్రాలయములయందును దంతవైద్యులచేతను ప్రపంచమంతటను వాడబడుచు బాధను నివారించు గుణమునకు ప్రఖ్యాతి గాంచినది శాస్త్రోక్తముగా పరిశోధించబడి డాక్టర్లచే చాలా ఎంతవత్సరములు ఉపయోగించబడినవిమ్మట అప్పుడు అందరికి అమ్మబడుచున్నది శాస్త్రోక్తముగా సరియగు పాళ్లలో జాగ్రత్తగా పరీక్షించి మిశ్రమముచేయబడిన "అనాసిన్" లోని నాలుగు ఔషధములు సహకార గుణము తో పనిచేసి మానసిక ఉద్రేకమును, శరీరబలిని తరుమబోగొట్టి హాయినిచ్చును బిళ్ల త్వరితముగా జీర్ణమగుట చేతనే వెంటనే పనిచేయగలుగుచున్నది "అనాసిన్" తప్పక ఉపశాంతి నిచ్చును

అనాసిన్ (రిజిస్టర్డు) పన్నెండు బిళ్లలుగల 12 ట్యూబులలో లభించుచున్నది

"అనాసిన్" కొనుటకు యీ సైజు పేలుగా యున్న గుర్తును గిలకుండుటకు, రబ్బరు నిరడా గల గాజుగొట్టములో పన్నెండు బిళ్లలు గలవు ఆకుపచ్చ, పసుపు-రంగులు గల గుర్తును చూసి, మీ స్నానపుగదిలోని బీరువాలోగాని, డ్రాయరులో గాని ఒక ట్యూబును సిద్ధముగా యుంచుడు.

ప్రథమచికిత్సగా వాడుటకు రెండు అణాల ప్యాకెటుకొనుడు. ఇది అన్ని స్టోరులలోను పచ్చ లేబుల్‌గల గాజు జాడీలలో వుండును

ఫెనాసెటిన్
జ్వరోద్రేకమును నొప్పులను నివారించుటకు ఫెనాసెటిన్ శేషముగా వాడతగియున్నదని డాక్టర్ల అనుభవము ఇది నరముల బాధకు మంచిగుణము నిచ్చును కొన్ని జ్వరములకు ఉష్ణమును సమ్మకముగా తగ్గించును దీనిని అనేకవ్యాధులకు ఉపయోగించుచున్నారు అజాతికిచెందిన ఉత్తమౌషధములలో ఇది ఒకటి

కేఫీన్
సాధారణమైన దుర్బలత్వమును మానసిక విచారమును పోగొట్టి ఉత్సాహము నిచ్చుటకు ఇది ఎక్కువగా సిఫార్సు చేయబడుచున్నది అలసిపోవుటచే వచ్చిన తలనొప్పులకు శిరోధారములకు సంబంధించిన వ్యాధులకు కేఫీన్ తరుచుగా వెంటనే ఉపశమనమునిచ్చును ఇరుకైన తావులలో వచ్చు తలనొప్పులను నివారించుటకు ఇది మంచి గుణము నిచ్చును

క్వినైన్
ప్రస్తుతము డాక్టర్లు దీనిని కటువైన ఘనికుగాను జ్వరనివారిణిగాను ఉపయోగించుచున్నారు దీనిలో కొంతవరకు నొప్పులను తగ్గించు గుణములుగూడా గలవు కనుబొమలమీద తీవ్రమైన నొప్పులు ముఖమందలి నరములబాధ చిన్న మోతాదులతోనే తగ్గిపోవును వ్యాధినివారణకు దీని విలువ జగద్విఖ్యాతము

అసిటిల్ - సాలిసిలిక్ ఆసిడ్
తలనొప్పులు నరముల బాధ తదితరబాధకరపరిస్థితులనుండి ఉపశమనమునిచ్చు ఉత్తమ ఔషధములలో ఇది ఒకటి జ్వరమును నొప్పులనునివారించు దీనిగుణమే ఇందుకాకారణము వాటియొక్క వేర్వేరు గుణములలో సుప్రసిద్ధముగా పని చేయు యీ నాలుగు ఔషధములనుండి మేము 'అనాసిన్' తయారుచేసి మీకు ఇచ్చుచున్నాము

ANACIN
TRADEMARK REGISTERED
ఇండియాలో తయారుచేయువారు
జియోఫ్రే మేనర్స్ అండ్ కంపెని లిమిటెడ్,
బొంబాయి కలకత్తా మద్రాసు ఢిల్లీ రంగూను కొలంబో
వైట్‌హాల్ ఫార్మకల్ కంపెనీ న్యూయార్కు (యు ఎస్ ఏ) వారి లైసెన్సుతో

Edited, Printed & Published by S Sambhu Prasad, at the Andhra Patrika Press. No. 7, Thambu Chetty St G. T. Madras.